వార్తా పత్రికలు
అధిక సంఖ్యలో పుస్తకముల
ముద్రణ కోసం
సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్
ప్రెస్ మల్టీకలర్ వెబ్
ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 22 విశాఖపట్నం, 27 అక్టోబరు 2022 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

వైజాగ్ మీడియా
ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్
మీడియాలో రిపోర్టింగ్- డిటిపి-
ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్-
సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్-
అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ
కొరకు సంప్రదించండి.
9393949345

## టిడ్కో ఇళ్ల నిర్వహణ బాగుండాలి : సీఎం



**గుంటూరు:** ఆంధ్రప్రదేశ్‌లో గృహనిర్మాణం పై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, బుధవారం తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గృహనిర్మాణంలో పురోగతిని వివరించిన అధికారులు.. వర్షాలు తగ్గినందున వేగంగా పనులు ముందుకు సాగుతాయని ఆయనకు తెలియజేశారు. ఈ ఒక్క 2022-23 ఆర్థిక సంవత్సరంలో గృహ నిర్మాణం కోసం రూ.5,005 కోట్లు ఖర్చు చేశామన్న అధికారులు.. విశాఖలో మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలపైనా ప్రత్యేక దృష్టిపెడుతున్నట్లు వివరించారు.

ఇక టిడ్కో ఇళ్లు నిర్వహణ బాగుండాలన్న సీఎం వైఎస్ జగన్.. వాటిని పట్టించుకోకపోతే మళ్లీ మురికి వాడలుగా మారే ప్రమాదం ఉంటుందని అధికారులకు హెచ్చరించారు. ఏ రకంగా ఆ ఇళ్లను నిర్వహించుకోవాలన్న దానిపై అసోసియేషన్లకు బాసటగా నిలవాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు.

**ఇప్పటికే వేల ఇళ్లు అప్పగింత**

కాలనీల్లో మౌలిక సదుపాయాలు, విద్యుద్దీకరణ పనులు కూడా సమాంతరంగా కొనసాగుతున్నాయని సీఎం జగన్‌కు అధికారులు వివరించారు. టిడ్కో ఇళ్లలో.. ఇప్పటికే 40,576 ఇళ్లు లబ్ధిదారులకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. డిసెంబర్ కల్లా 1,10,672 ఇళ్లు లబ్ధిదారులకు అప్పగిస్తామని, వచ్చే ఏడాది మార్చికల్లా మరో 1,10,968 ఇళ్లు అప్పగిస్తామని, ఫేజ్-1కు సంబంధించి దాదాపుగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ముగిసిందని సీఎం జగన్ వద్ద అధికారులు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు టిడ్కో ఇళ్ల నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్న అధికారులు.. వేయి ఇళ్లకు పైగా ఉన్న చోట్ల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇళ్ల నిర్వహణపై వారికి అవగాహన, మార్గదర్శకాలు సూచిస్తున్నామని, శుభ్రతతో పాటు శానిటేషన్, విద్యుత్ దీపాల నిర్వహణ, వీధి లైట్లు, మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్వహణ తదితర అంశాలపై అసోసియేషన్లకు అవగాహన కల్పిస్తున్నామని అధికారులు చెప్పారు.

ఈ సమీక్షా సమావేశంలో గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, పురపాలక పట్టణాభివృద్ధిశాఖమంత్రి ఆదిమూలపు సురేష్, ఏపీఎస్‌హెచ్‌సీఎల్ ఛైర్మన్ దవులూరి దొరబాబు, ఏపీ టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్, పురపాలక,

(మిగతా 2లో)

## ఏపీలో నిర్మలా సీతారామన్ పర్యటన



**విజయవాడ, (పీఐబీ):** ఆంధ్ర ప్రదేశ్ లో మూడురోజుల పర్యటన లో భాగంగా బుధవారం రాత్రి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ విజయవాడ చేరుకున్నారు.

27వ తేదీ ఉదయం రోడ్డు మార్గంలో పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరం మండలం మత్స్యపురం గ్రామానికి వెళ్లనున్నారు. గతంలో పార్లమెంట్ సభ్యులు గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేయడంలో భాగంగా ప్రధాన మంత్రి సాంసద్ ఆదర్శ గ్రామ యోజన కింద నిర్మలా సీతారామన్ పెదమైనవాని లంక గ్రామాన్ని దత్తత తీసుకున్నారు.

మత్స్యపురం గ్రామంలో గం. 11:00 లకు "ర్యాపిడ్ శాండ్ ఫిల్టర్ ఆఫ్ డ్రింకింగ్ వాటర్ స్కీమ్ "ను పరిశీలించనున్నారు.

అనంతరం మత్సపురం నుంచి నర్సాపురం చేరుకుంటారు.

27వ తేదీ మద్యాహ్నం గం. 01:30 లకు పి.ఎమ్. లంక గ్రామంలోని డిజిటల్ కమ్యూనిటీ సెంటర్ ను సందర్శిస్తారు. డిజిటల్ కమ్యూనిటీ సెంటర్ నుంచి " ఏంటీ ఎరోషన్ ఎంబ్యాంక్మెంట్ & స్కిల్ డెవెలప్మెంట్ ప్రాజక్టు" ను మంత్రి ప్రారంభిస్తారు. సాయంత్రం రోడ్డు మార్గం ద్వారా కాకినాడ చేరుకుంటారు.

28వ తేదీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ పర్యటన వివరాలు:

ఉదయం గం 09:30 లకు జెఎన్టీయూ ప్రాంగణంలోని "ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ (ఐఐఎఫ్టీ) క్యాంపస్ " ను ప్రారంభించనున్నారు.

అనంతరం రోడ్డు మార్గంలో విశాఖపట్నం బయలుదేరి వెళ్తారు.

సాయంత్రం గం. 04 00 లకు గీతం యూనివర్శిటీ ఆడిటోరియంలో నిర్వహించే "ఎన్టీఆర్ మెమోరియల్ లెక్చర్" లో పాల్గొంటారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని, పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని జిల్లా కలెక్టర్ డా. ఏ.మల్లికార్జున అన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వాలన్నారు. ఈ నెల 20 వ తేదీ నాటికి సింగిల్ డెస్క్ పోర్టల్లో 115 దరఖాస్తులు రాగా అందులో 74 దరఖాస్తులు నిర్దేశించిన గడువులోగా ఆమోదించామని, 10 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని, మిగిలిన 31 దరఖాస్తులు ఎస్-ఎల్ఏ పరిధిలో పెండింగ్ లో ఉన్నాయని వివరించారు. అప్లికేషన్లు పెండింగ్ లేకుండా చూడాలని పర్యావరణ, కాలుష్య నియంత్రణ మండలి అధికారిని ఆదేశించారు. గాజువాకలో నిర్మిస్తున్న కార్మిక రాజ్య భీమా ఆసుపత్రికి సంబంధించి అన్ని అనుమతులు సత్వరం మంజూరు చేయాలని జీవీఎంసీ, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఎస్.సి/యస్. టి ఔత్సాహికులకు గతంలో కేటాయించి తిరిగి తీసుకున్న ఐ లా భూములలో 72 మందికి గానూ 54 మందికి తిరిగి కేటాయించామని , మిగిలిన 18 మందికి కూడా సత్వరమే కేటాయించాలని ఏపీఐఐసి జోనల్ అధికారికి ఆదేశించారు. గాజువాక ఆటోనగర్ లో వివిధ పరిశ్రమలకు జీవీఎంసీ ద్వారా త్వరలోనే నీటి సరఫరా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని వెల్లడించారు. పెందుర్తి మండలం గుర్రం పాలెం నందు గల పరిశ్రమల ప్రాంతానికి ఐలా హెూదా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారికి సూచించారు. మధురవాడ ఐ టి పార్క్ నందు బస్ సౌకర్యం, పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని ఆర్టీసీ, పోలీస్ అధికారులను ఆదేశించారు. పనిచేయని వీధి లైట్లు అన్ని మరమ్మత్తులు గావించాలని జీవీఎంసీ సిబ్బంది కి సూచించారు. 23 మంది పారిశ్రామిక వేత్తలకు రూ. 85,28,444 /- ప్రోత్సాహకాలు అందించినట్లు తెలిపారు. గాజువాకలో ఆటోనగర్

(మిగతా 2లో)

## అగనంపూడి వైద్య సిబ్బందికి అండదండలెవరు?




**గాజువాక, (విశాఖ సమాచారమ్):** అగనంపూడి ఏరియా ఆసుపత్రి వైద్యులు అంటే... విశాఖ జిల్లా ఉన్నత వైద్యాధికారులకు ఇతర విభాగ అధిపతులకు మక్కువ ఎక్కువ. వారు విధులకు హాజరు కాకుండా విధుల్లో నిర్లక్ష్యం వహించిన రోగులకు సరైన వైద్యం అందించకపోయినా నేరుగా వైద్యులపై ఫిర్యాదులు వచ్చిన పట్టించుకోరు. పట్టించుకోకుండా వైద్యాధికారులకే వత్తాసు పలుకుతూ ఫిర్యాదులు చేసిన వారి పట్ల వివక్ష చూపడం వింతగా ఉంది. అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు గగనం అయిపోయాయనీ.. దీనిపై నేరుగా ఫిర్యాదులు అందుతున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నత అధికారులు లు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇటీవలే జిల్లాకు వచ్చిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజినీకి ఎక్కడి ఆసుపత్రి పై ఫిర్యాదులు అందాయి అయినా కూడా ఇప్పటివరకు చర్యలు లేవు పలువురు ఇచ్చిన సమాచారం. ప్రత్యేకించి 24 గంటలు ఇక్కడ ప్రసూతి సేవలు అందడం లేదనేది రోగుల బంధువుల ఆరోపణ. అత్యవసర సేవలు అందించకుండా కేజీహెచ్కు తరలిస్తున్నారనేది నిర్వాసిత గ్రామాల ప్రజల మాట. ఎంత జరుగుతున్న జిల్లా ఉన్నత అధికారులు గానీ ఇటు వైద్య శాఖ లోని జిల్లా స్థాయి అధికారులు గానీ ఎటువంటి చర్యలకు ఉపక్రమించడం లేదు . బహుశా వైద్యుల నిర్లక్ష్యంతో రోగుల ప్రాణాలు గాల్లో కలిశాక స్పందిస్తారేమో వేచి చూడాలి.

(జి. రాంబాబు, గాజువాక ప్రతినిధి)

## 98వ వార్డులో మౌలిక వసతులు కల్పిస్తాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జివిఎంసి పరిధిలో ఉన్న ప్రతి వార్డులో మౌలిక వసతులు కల్పిస్తామని జివిఎంసి పి. రాజాబాబు పేర్కొన్నారు. బుధవారం, ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జోన్-8, 98వ వార్డు పరిధిలోని అడవివరం ఎస్.సి.కోలనీ, విజనిగిరి కోలనీ, మైత్రినగర్ తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేట పిసిని వరాహ నరసింహంతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డుల సమస్యలు కార్పొరేటర్ తమ దృష్టికి తీసుకొచ్చారని వాటిలో ముఖ్యంగా బిఆర్టిఎస్ రోడ్డు పనులు ఆగినందున ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారితో, జిల్లా రెవెన్యూ అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని, కొండ నుండి వర్షపు వరద నీరు వలన దిగువన ఉన్న కాలువలలో పూడికలు ఏర్పడుతున్నాయని, వాటిని తొలగిస్తామని, ఎస్.సి. కోలనీలో వరద నీరు గెడ్డలో కలిసే విధంగా అనుసంధానం చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు అంచలంచెలుగా చేస్తామన్నారు. పంట కాలువలలోని "తోములు" శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు వచ్చినప్పుడు దేవస్థానానికి చెందిన శ్రీదేవి షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఉన్న సెప్టిక్ ట్యాంకు నీరు బయటకు వచ్చి దుర్వాసన వ్యాపిస్తుందని, దానిని ఎండోమెంట్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. మైత్రి నగర్లో పార్కు ఎంట్రన్స్ ప్రక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఇండోర్ స్టేడియం, ఓపెన్ జిమ్, పార్కు కి రక్షణ గోడ, రోడ్లు, విద్యుత్ మొదలైన మౌలిక వసతులు కల్పనకు అంచనాలు సిద్ధం చేస్తామని కార్పొరేటర్ కు తెలిపారు. అంతే కాకుండా వార్డులో శిధిలమైన రోడ్లు, కాలువలను పునరుద్ధరణకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, కార్యనిర్వాహక ఇంజినీరు సంతోషి, ఎసిపి ఐ.వి. రమణ మూర్తి, ఎఎంఓహెచ్ సిహెచ్. సత్యనారాయణ, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులను ఖరారు చేసిన ద.మ. రైల్వే




**విజయవాడ, (పీఐబీ):** ప్రపంచ స్థాయి సౌకర్యాలను మెరుగయిన సదుపాయాలతో అందించడానికి మరియు స్టేషన్‌ల సుందరీకరణలో భాగంగా రైల్వేలు రైల్వే స్టేషన్‌ల పునరాభివృద్ధి'ని ప్రారంభించాయి. ఇందులో భాగంగా, దక్షిణ మధ్య రైల్వే తన పరిధిలోని ప్రధాన స్టేషన్ల అప్‌గ్రేడేషన్‌ను చేపట్టింది. ఇప్పుడు, ప్రపంచ స్థాయి సౌకర్యాలతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అప్-గ్రేడేషన్ చేపట్టడానికి కాంట్రాక్ట్ ఇవ్వబడింది .మరియు దానిని 36 నెలల వ్యవధిలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్ట్ అమలుకు అంచనా సుమారుగా రూ.699 కోట్లు.

NSG1 స్టేషన్ (నాన్ సబర్బన్ గ్రేడ్ 1) విభాగంలో జోన్ అంతటా ఉన్న ఒకే ఒక స్టేషన్ సికింద్రాబాద్ స్టేషన్. రూ. 500 కోట్ల ఆదాయం లేదా సంవత్సరానికి 20 మిలియన్ల ప్రయాణికులు ఉన్న స్టేషన్లు NSG1 కిందకు వస్తాయి. తెలంగాణ రాష్ట్ర రాజధాని ప్రాంతంలో ఉన్న ఈ స్టేషన్‌కు అత్యంత ప్రాధాన్యత ఉంది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో సగటున రోజుకు 200 రైళ్లను నడుపుతున్నారు, సగటున 1.8 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. రాబోయే రోజుల్లో వీరిసంఖ్య పెరుగుతుందని అంచనా వేయబడింది .ఇందుకు అనుగుణంగా ఆధునిక సౌకర్యాలు మరియు సదుపాయాలతో స్టేషన్‌ను పెద్ద ఎత్తున అప్‌గ్రేడ్ చేయడానికి ప్రతిపాదించబడింది.

రైలు వినియోగదారులకు ఎలాంటి అవాంతరాలు /ఇబ్బందులు లేని అనుభవాన్ని అందించడానికి స్టేషన్ కాంప్లెక్స్‌ను ప్రపంచ స్థాయి సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు మరియు ప్రయాణీకుల సౌకర్యాలతో అనుసంధానించడానికి

దక్షిణ మధ్య రైల్వే ఒక మాస్టర్ ప్లాన్‌ను రూపొందించింది. సికింద్రాబాద్ స్టేషన్ అప్‌గ్రేడేషన్ కింద చేపట్టిన పనుల సంక్షిప్త సమాచారం:

G+3 అంతస్తులతో ఉత్తరం వైపు కొత్త స్టేషన్ భవనం & G+3 అంతస్తులతో దక్షిణం వైపు భవనం

రెండు అంతస్తుల స్కై కన్కోర్స్ ( పై మార్గం నుండి ప్రయాణీకులను సమూహముల నుండి బయటికి వెళ్లేందుకుగాను )

స్టేషన్‌కు ఉత్తరం వైపు మల్టీ-లెవల్ పార్కింగ్ & దక్షిణ దిశలో భూగర్భ పార్కింగ్

ట్రావెలేటర్‌లతో పాటు రెండు నడక మార్గాల నిర్మాణం (7.5మీ) అంటే

(మిగతా 2లో)

## విద్యార్థులను ఆకట్టుకున్న పోలీసు ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పోలీసు ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ బుధవారం రెండవ రోజు జిల్లా ఎస్పీ గౌతమి శాలి అధ్యక్షతన జాగిలాల విన్యాసాలతో ప్రారంభించారు. విద్యార్థులకు విశేషంగా ఆకర్షించిన జాగిలాల విన్యాసాలు

పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, పోలీసుల విధినిర్వహణలో వాడే ఆయుధాల గూర్చి విద్యార్థులు తెలుసుకోవడం ఎంతో అవసరమన్న జిల్లా ఎస్పీ. గౌతమిశాలి.

అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో పోలీసు అమర వీరుల వారోత్సవాల సంధర్భంగా ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ ను 2వ రోజు నారాయణ, భాష్యం, చైతన్య, జీవీఎంసీ, సంయుక్త తదితర స్కూల్ మరియు కాలేజ్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆనందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గౌతమి శాలి మాట్లాడుతూ... పోలీసులు విధి నిర్వహణలో భాగంగా వారు వినియోగించే అత్యాధునిక ఆయుధాలు , క్రైమ్ కేసు చేధనలో సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ వినియోగం, పోలీసు జాగిలాలు క్రైమ్ కేసులలో నిందితులను పట్టుకోవడం, మత్తు పదార్థాలను కనిపెట్టడం, పేలుడు పదార్థాలను కనిపెట్టడం, బాంబు డిస్పోజల్ పనిముట్లు, నేరదర్యాప్తు విధానం తదితర విషయాలను విద్యార్థులకు అవగాహన కల్పించాలని మరియు

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

## టిడ్కో ఇళ్ల నిర్వహణ బాగుండాలి : సీఎం

పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, ల్యాండ్ అడ్మిని స్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి సాయి ప్రసాద్, గృహనిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, ఆర్థికశాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ, సీసీఎల్‌ఏ సెక్రటరీ ఏ.ఎండీ. ఇంతియాజ్, గృహనిర్మాణశాఖ ప్రత్యేక

కార్యదర్శి రాహుల్ పాండే, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ డాక్టర్ లక్ష్మీషా, టిడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జి పనులు త్వరగా ప్రారంభించాలని ఏపీఐఐసి, ఐలా అధికారులను ఆదేశించారు . ఆటోనగర్ లో హరిత వనాలను విరివిగా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఐలా కమీషనర్ కు సూచించారు. ఆటోనగర్ పరిసర ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి కాలుష్య ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏపీఐఐసి కి సంబంధించి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈకార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రామలింగేశ్వరరాజు, ఏపీఐఐసీ జెడ్ఎం రంగయ్య, ఐలా చైర్మన్ రఘు, ఐలా ఆటోనగర్ ప్రెసిడెంట్ బాలాజీ, చిన్న పరిశ్రమల ప్రెసిడెంట్ సాంబశివరావు , ఎం.ఎస్.ఎం.ఈ ఏడి శ్రీను, ఏపీ ట్రాన్స్కో, జీవీఎంసీ, వ్యవసాయ, మత్స్య శాఖ, అగ్ని మాపక, టౌన్ ప్లానింగ్, , పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులను ఖరారు చేసిన ద.మ. రైల్వే

ఉత్తర & దక్షిణ వైపు భవనాల వద్ద ఈస్ట్ & వెస్ట్ మెట్రో స్టేషన్‌ల స్కైవేతో అనుసంధానం చేస్తూ ఉత్తరం వైపు నడిచి వెళ్లేందుకు ఏర్పాటు కొత్త స్టేషన్ లో అవసరాలకు అనుగుణంగా సదుపాయాలు /వసతులు అందించేందుకు ఇదివరకే ఉన్న ప్లాట్‌ఫారమ్‌ల పునరుద్ధరణ.

ప్రయాణికుల మరియు వాహనాల కదలికలను నియంత్రించడానికి ప్రవేశ & నిష్క్రమణ మార్గాలకు వేర్వేరుగా బ్లాక్ లు 5000 కె.డబ్ల్యూ .పి సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం.

స్టేషన్ అప్‌గ్రేడేషన్ (స్థాయిని పెంచడం )యొక్క ప్రధాన లక్ష్యం నగర ప్రధాన స్థలమయిన స్టేషన్ ప్రాంగణాన్ని పునరాభివృద్ధి చేయడం, మెరుగైన కనెక్టివిటీ మరియు రైలు ప్రయాణీకుల కదలిక, ప్రయాణీకులకు సౌకర్యవంతమైన పిక్ అప్ మరియు డ్రాప్ ఆఫ్ లను, ప్రయాణికులకు పట్టణ రవాణాతో అనుసంధానం చేయడానికి మరియు వ్యాపార అవకాశాలు మరియు ఆదాయ ఉత్పత్తి పెంచడం మొదలైనవి.

ఈ విషయంపై జనరల్ మేనేజర్ (ఇన్‌చార్జ్) శ్రీ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేయడం చాలా అవసరమని, అన్ని వర్గాల ప్రజల అవసరాలకు అనుగుణంగా ముఖ్యమైన రైల్వే స్టేషన్‌లను ప్రాధాన్యతా ప్రాతిపదికన అప్‌గ్రేడ్ చేయడానికి కట్టుబడి ఉందని చెప్పారు. , నిర్ణీత గడువులోగా మొత్తం ప్రక్రియ పూర్తయ్యేలా బాధ్యతతో నిర్దిష్ట కాలంలో పూర్తి చేసేందుకుగాను నిర్వహణ సంస్థకు సహకారం అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

### విద్యార్థులను ఆకట్టుకున్న పోలీసు ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్

విద్యార్థులు పోలీసు శ్రమను విధినిర్వహణలో వారి కష్టాన్ని అర్థం చేసుకొని భవిష్యత్తులో పోలీసులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించే ఆకాశం ఏర్పడడంతో పాటు పోలీసు శాఖ పట్ల మక్కువ కలిగి పోలీసు విధుల్లో చేరేందుకు ఆసక్తి చూపించాలనే ఉద్దేశంతో ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఈ వారోత్సవాల్లో సమాజ భద్రత, దేశ రక్షణకు విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలైన వ్యాసరచన, వక్తృత్వ పరీక్ష పోటీలను విద్యార్థులకు నిర్వహించడంతోపాటు, అమరులైన పోలీసు కుటుంబాలను పరామర్శించడం మరియు మెడికల్ క్యాంపు, బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహిస్తున్నామన్నారు.

ఈ ఓపెన్ హౌస్ లో బాంబుడిస్పోజబుల్ టీం, కమ్యూనికేషన్స్, నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్ స్క్వాడ్ బృందాలు, ఆయుధాల %--% విడి భాగాల సమాచారం గూర్చి ( ఎకె - 47 , పిస్టల్, గ్లో 17, కార్బన్ , ఇన్సాస్ రైఫిల్, గ్యాస్ గన్, గ్రేనేడ్ తదితర ఆయుధాలు గూర్చి మాబ్ ని కంట్రోల్ చేసే వజ్రా వాహనం ప్రదర్శించి జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

బాడీ వర్న్ కెమెరాలు, డ్రోన్ కెమెరా, వి.హెచ్.ఎఫ్ సెట్, రోబో డ్రెస్ ప్రదర్శనలో ఉంచారు. బాంబ్ డిస్పోజల్ టీం వినియోగించే డీప్ సెర్చ్ మెటల్ డిటెక్టర్, టెలిస్కోప్ మ్యానిపులేటర్, రిమోట్ వైర్ కట్టర్ లను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు.

డాగ్ స్క్వాడ్ ట్రాకింగ్ చేసే ' జిక్కీ ' జాగిలం దొంగతనాలు, హత్యలు తదితర క్రైం కేసులలో నిందితులను గుర్తిస్తుంది. ఈ జాగిలం నేర స్థలంలో నిందితులను పట్టు కునేందుకు ఏ విధంగా ట్రాక్ చేస్తున్నది విన్యాసంతో చూపించారు. " వోల్గా " జాగిలం పేలుడు పదార్థాలను గుర్తిస్తుంది. రాఖి జాగిలం మత్తు పదార్థాలను, గుర్తిస్తుంది. ఈ జాగిలాల విన్యాసాలు విద్యార్థులకు విశేషంగా అలరించాయి.

అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్ మాట్లాడుతూ 'ఓపెన్ హౌస్' ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దిశా యాప్ ను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో డౌన్లోడ్ చేయించి అత్యవసర సమయంలో సమయంలో ఉపయోగించాలన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గూర్చి, దిశ యాప్ వలన వనగూరే ప్రయోజనాలు, దిశా బస్ లో బాధిత బాలికను పరీక్షించేందుకు బస్సును ప్రదర్శనలో ఉంచి, విద్యార్థులకు అవగాహన కల్పించిన అనకాపల్లి దిశా పోలీసులు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్ , దిశా డిఎస్పి ఎం.మహేశ్వరరావు రిజర్వ్ ఇన్స్పెక్టర్ సతీష్ అనకాపల్లి టౌన్ ఎస్.హెచ్.ఓ మోహనరావు, దిశా పిఎస్ సిఐ లక్ష్మి తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యులందరూ నిర్ణీత వేళలు పాటించాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కేజీహెచ్ లో వైద్యులందరూ సమయ వేళలు పాటించి ఆసుపత్రికి వచ్చే రోగులందరికీ అత్యుత్తమ వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున వైద్యులకు సూచించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలక్టరు డా.ఎ.మల్లిఖార్జున కేజీహెచ్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందుగా ఆర్థోపెడిక్ కాంప్లెక్స్ కు చేరుకొని అక్కడ ఉన్న యూనిట్ ప్రొఫెసర్స్, ఇంఛార్జి లతో రోగులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.

కొంతమంది సిబ్బంది విధులలో లేనందున కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. హెచ్. ఓ. డీ లు, యూనిట్ ఇంఛార్జి లు, మెడికల్, నాన్ మెడికల్ సిబ్బంది తప్పక బయో మెట్రిక్ హాజరు నమోదు చేయాలని అన్నారు. ఉదయం సమయం లో నమోదు చేసి ఆసుపత్రి నుండి బయటకు వెళ్ళినట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి యూనిట్ లో మూవ్మెంట్ రిజిస్టర్ నిర్వహించాలని తెలిపారు. పని వేళలలో తప్పకుండా ఔట్ పేషెంట్ విభాగంలో గానీ , వార్డులలో గానీ ఉండాలని అన్నారు.

అనంతరం జెనరల్ మెడిసిన్ వార్డ్ ను పరిశీలించి పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదని గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డు పరిసరాలు శుభ్రంగా ఉంచాలని , రోగులకు అసౌకర్యం లేకుండా చూడాలని నర్సింగ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. రోస్టర్ ప్రకారం సిబ్బంది అందరూ తప్పక విధులకు హాజరు కావాలని అన్నారు. ఇకపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తానని , తదుపరి విజిట్ కి వచ్చినప్పుడు అన్నీ సక్రమంగా ఉండాలంటూ అధికారులను ఆదేశించారు.

ఈ తనిఖీ సమయంలో కలెక్టర్ తో పాటు కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. మైథిలి, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ బి.ఎ. నాయుడు, ఇతర వైద్యాధికారులు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డ వెలగపూడి



కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): వైకాపా ప్రభుత్వంపై స్థానిక తెలుగుదేశం నేతలు బుధవారం నాడు విరుచుకుపడ్డారు. ప్రత్యేకంగా వెలగపూడి నేతృత్వంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అనేక ఆరోపణలు చేశారు. వాటి వివరాలు:

జగన్ కి చిత్త శుద్ధి లేదు. పేదలు అంటే కనికరం లేని ప్రభుత్వం ఇది.. తూర్పు నియోజక వర్గంలో 3210 ఇళ్ళు ఇచ్చినట్టు టీడీకో రిపోర్ట్‌లో చూపించారు. ఇప్పుడు 120 ఇల్లు చూపిస్తున్నారు. విశాఖ లో విలువైన భూములు కబ్జా చేస్తున్నారు. విశాఖ ఈస్ట్ లో లబ్ధిదారులకు 50 కిలోమీటర్ల దూరంలో రెడ్డిపల్లి లో స్థలాలు ఇస్తున్నారు. పేదలకు విలువైన భూములు ఇవ్వకుండా కొట్టేసే ఆలోచన లో ఉన్నారు. ఒక్క విశాఖ లో ప్రభుత్వ పథకాలకు భూములు కొనే అనుమతి ఇవ్వలేదు. 225 చదరపు అడుగులు జగనన్న ఇల్లు కట్టేస్తారుట.. కనీసం నిద్ర పోవడానికి ఒక మంచం కూడా వేసుకునే అవకాశం లేని ఇల్లు ఇస్తారా. ఈ నెల 28 నుంచి ఈ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు మీద పోరాటం చేస్తాం.

నవంబర్ రెండో వారం వరకు వేచి చూస్తాం..ఈ జివిఎంసి అధికారులు పేదల ఇళ్ల విషయం లో నిర్ణయం తీసుకోకపోతే ...జివిఎంసి ప్రధాన కార్యాలయం ముందు నిరసన చేస్తాం.

టీడీపీ విశాఖ పార్లిమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు . టీడీపీ హయం లో పట్టణ ప్రాంతంలో 70 వేలు పట్టాలు ఇచ్చాము. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పట్టాలను ప్రక్కన పెట్టారు. రిజిస్ట్రేషన్ , ఇల్లు నిర్మాణాలకు అనుమతి ఇవ్వలేదు. ఇచ్చిన పట్టాలకు తక్షణమే రిజిస్ట్రేషన్ హక్కు కలిపించి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలి.

# మాతా శిశు ఆరోగ్యానికి ప్రాధాన్యత



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో మాతా శిశు ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మహిళ శిశు సంక్షేమ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గర్భిణులు, బాలల్లో కలిగే రక్తహీనత ముఖ్యంగా పౌష్టికాహార లోపం వల్లనే ఏర్పడుతుందన్నారు. మహిళ గర్భం దాల్చిన నాటి నుండి వైద్యుల సలహాలను అనుసరించి పౌష్టికాహారం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అంగన్వాడి కేంద్రాల లో వైయస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా గర్భిణీలకు, పిల్లలకు పోషకాహారం అందించడం జరుగుతుందన్నారు. ఆయా అంగన్వాడీ కేంద్రాలలో గుర్తించిన గర్భిణీ, 5 సం.ల లోపు పిల్లలకు పౌష్టికాహారం ప్రతి రోజు తప్పక అందజేయాలన్నారు. క్షేత్రాధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో బాలల రక్తహీనత 10 శాతం వరకు ఉన్నట్లు వైద్య అధికారులు అంచనా వేశారన్నారు. గ్రామ సచివాలయ ఉద్యోగుల సహాయం తీసుకోవాలన్నారు. అదేవిధంగా పిల్లల ఎదుగుదల గురించి కూడా వివరాలు సేకరించి అవసరమైన విటమిన్లు, పౌష్టికత గల తగిన ఆహారాన్ని ఇవ్వాలన్నారు. వివిధ సెంటర్లలో ఎంతమంది గర్భవతులు, చిన్న పిల్లలు ఉన్నారు, ఎంతమందికి పౌష్టికాహారం అందుతుంది, అనే విషయాలను కలెక్టర్ ఆయా ఐసిడిఎస్ సూపర్వైజర్ లను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు జి.ఉషారాణి, సి.పి.ఓ. రామారావు, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎ. హేమంత్, జిల్లా బాలల సంరక్షణ అధికారి సత్యనారాయణ, జిల్లాలోని సిడిపివో లు, సూపర్ వైజర్ లు తదితరులు పాల్గొన్నారు..

# గాజువాక భూ సమస్యలు పరిష్కరించండి: పల్లా



గాజువాక, (విశాఖ సమాచారమ్): గత ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 301. .296. మరియు 388. పట్టాలపై ఆంక్షలు ఎత్తకపోతే 15 రోజుల్లో మహా ఆందోళన చేసేందుకు సిద్ధమవుతామని మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గాజువాక తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే గాజువాక భూ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికై మూడున్నర సంవత్సరాలు గడుస్తున్నా గాజువాక భూ సమస్యను పరిష్కరించడం లో తీవ్రంగా వైఫల్యం చెందారని అన్నారు. కనీసం పేద బలహీన బడుగు వర్గ ప్రజలను ఉద్దేశించి తెలుగుదేశం ప్రభుత్వం గాజువాక భూములపై ఇచ్చిన జీవో నెంబర్ 301 పట్టాలు పైన గాని. కొండ ప్రాంతంలో పేదలకు ఇచ్చిన 296 పట్టాలు పైన గాని. జీవో నెంబర్ 388 పట్టాల పైన ఆంక్షలు ఎత్తివేంచి. రిజిస్ట్రేషన్ లో మరియు ప్లాన్ అప్రూవల్ మంజూరు చేయడం వంటి ప్రక్రియను ప్రారంభించకపోవడం అత్యంత బాధాకరమన్నారు. 15 రోజుల్లోపు. 301. 296.388. పట్టాలపై ఆంక్షలు ఎత్తివేయకపోతే కొత్త గాజువాకలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని గాజువాక మాజీ శాసనసభ్యులు విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పళ్ళ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసమర్థ విధానాలు వలన 26,000 కుటుంబాలు ఇబ్బంది పడడం కాకుండా రిజిస్ట్రేషన్ మరియు అప్రూవల్స్ ద్వారా ఆదాయం కూడా కోల్పోతున్నారు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో జీవో నెంబర్ 44 ను చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం గౌరవించిందని అదే స్ఫూర్తితో టిడిపి ప్రభుత్వం ఇచ్చిన 301..296.388. పట్టాలను ప్రభుత్వం గౌరవించి రిజిస్ట్రేషన్ మరియు పురపాలక అనుమతులు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్. రాష్ట్ర పార్టీ కార్యదర్శి కార్పొరేటర్ బోండా జగన్. రాష్ట్ర పార్టీ కార్యదర్శి పుచ్చ. విజయ్ కుమార్.. జివిఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు కార్పొరేటర్లు మొల్లి ముత్యాల నాయుడు. రౌతు శ్రీనివాసరావు పల్లా శ్రీనివాసరావు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పులి వెంకటరమణారెడ్డి. జిల్లా టిఎన్టియుసి అధ్యక్షులు విల్లా రామ్మోహన్ కుమార్. జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఎస్.. అనంతలక్ష్మి.. రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్ బాబు రాష్ట్ర టిఎన్టిసి కార్యదర్శి పంచదారల ఉగ్రం. స్టీల్ టి ఎన్ టి సి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి... జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు నంబర్ చిన్నదేవుడు. జిల్లా టిఎన్టియుసి ఉపాధ్యక్షులు నంబర్ పెద్ద దేవుడు. గాజువాక నియోజవర్గ టిఎన్టిసి ప్రధాన కార్యదర్శి అరుగులమనీ.. రాష్ట్ర టిడిపి నాయకులు చెరుకూరు నాగేశ్వరరావు ,గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదల శ్రీనివాసరావు ,గాజువాక నియోజకవర్గం జిల్లా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

గురువారం 27-10-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం

తిథి : విదియ మ. 12.43
నక్షత్రం : విశాఖ మ. 12.08
వర్జ్యం : మ. 03.53 ల 05.23




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607


# ఆరిలోవలో గడపగడపకు..



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): 12వ వార్డు దుర్గా నగర్ లో స్థానిక కార్పొరేటర్ అక్కర మాని రోహిణి ఆధ్వర్యంలో గడపగడపకి మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు.


ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు ముఖ్యంగా జగనన్న ప్రభుత్వంలో అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు .ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సత్తి మందారెడ్డి, సుబ్బారెడ్డి, వాసు, సుజాత, మోహన్, సంతోష్, అర్జున్ , రాజులమ్మ, సి ఒ రమణ సచివాల సిబ్బంది వాలంటీర్లు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటక్ ప్యానల్‌ను గెలిపించండి



గాజువాక, (విశాఖ సమాచారమ్): త్రిష్ట్ ఎన్నికల్లో ఇంటర్ ప్యానెల్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరుతూ ప్లాం ట్లో ఇంటక్ నాయకులు కోక్-ఓవేన్, బ్లాస్ఫర్నేస్, ఆర్ఎంహెచ్పి, యార్డలరీ షాప్స్, టౌన్ అడ్మిన్, రోలింగ్ మిల్స్, సింటర్ ప్లాంట్, ఆర్ఎంహెచ్పి విభాగంలో అభ్యర్థులతో పాటు నాయకులు ప్రచారం ముమ్మరం చేశారు. తాము అధికారంలోకి వస్తే త్రిష్ఠ వినూత్న మార్పులు తీసుకొచ్చి, ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇంటక్ విజ యానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి విభాగంలో పర్యటించి కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అభ్యర్థులు కొరిబిల్లి అప్పారావు, డి. అరవిందుకుమార్, వంగల పూడి ఈశ్వరరావు, ఉరిటి యల్లారావు, కోరాడ వెంకటరావు, మరియు ఐఎన్టీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్నులు చెల్లించండి- జప్తును నివారించండి



గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 59 వ వార్డు తుంగ్లం పరిసర ప్రాంతంలో ఉన్న శ్రీనివాస ఇన్‌ఫ్రా ఆస్తి పన్ను నిమిత్తం గాజువాక జోనల్ పరిధిలో జోనల్ కమిషనర్ పి సింహాచలం పర్యవేక్షణలో అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రామనారాయణ మరియు రెవెన్యూ ఆర్ ఐ కే ప్రభాకర్ ఆధ్వర్యంలో రూ. 13,48,808/రూపాయలకు ఆస్తిపన్ను వసూలు చేశారు. ఈ సందర్భంగా గాజువాక జోనల్ కమిషనర్ సింహాచలం మాట్లాడుతూ గాజువాక జోనల్ పరిధిలో పన్ను బకాయి దారులు అక్టోబర్ 31 లోపు చెల్లించవలనని లేనియెడల,చట్ట రిచ్చ వారి ఆస్తులను జప్తు చేయబడుతుందని విజ్ఞప్తి చేశారు. మరియు 71.68 కోట్లు కి 35 .10 కోట్లు వసూలు చేసినట్లు తెలియపరిచారు.


వి-శాఖ
సమాచారమ్
చదవండి చదివించండి
సెల్: 9393949345

విశాఖ సమాచారమ్

గురువారం 27-10-2022

# 'అహం బ్రహ్మాస్మి'

'అహం బ్రహ్మ అస్మి' అంటే నేను 'బ్రహ్మ' అగుగాక అని, బ్రహ్మ జ్ఞానం సంపాదించాలని అంతరార్థం. నేనే బ్రహ్మను అంటే నాలోనే 'బ్రహ్మ' ఉన్నాడనే భావన రావాలి. నేనే బ్రహ్మను, నేను ఏం చేసిన అది బ్రహ్మజ్ఞ అంటే కుదరదు!

మనం చేసేది మనసా, వాచా, కర్మణా అంతరాత్మ చెప్పిందే అయితే నిశ్చయంగా మనం 'బ్రహ్మమే"! దీని ప్రకారం బ్రహ్మ ఎవరో కాదు, నేనే అని ఈ ఉపనిషత్తు వాక్యం చెబుతుంద. ఇక మరో మహావాక్యం తత్వమసి. తత్వం అంటే నువ్వు, నువ్వు కూడా బ్రహ్మవే అని దీని అర్థం.

సామవేదంలోని చాందోగ్యోపనిషత్తు నుంచి వచ్చిన వాక్యం ఇది. మరో మహత్తర వాక్యం 'అయమాత్మా బ్రహ్మ'. అంటే ఈ ఆత్మే బ్రహ్మ అని అర్థం.

అథర్వణవేదంలోని ముండకోపనిషత్తు నుంచి ఈ వాక్యం వచ్చింది. ఈ మహత్తర వాక్యాల సారాన్నంతా మళ్లీ ఒకే వాక్యంలో చేర్చి చెప్పటం జరిగింది. అదే 'సర్వం ఖల్విదం బ్రహ్మ'. అంటే ఈ సృష్టిలో ఉన్నదంతా బ్రహ్మమే తప్ప మరేమీ కాదు!ఈ వాక్యాల సారం అర్థమయితే చాలు, భగవంతుడు మరెక్కడో లేడు-మన అందరిలోనూ, అన్ని జీవుల్లోనూ ఉన్నాడనే భావన వస్తుంది.

మన అంతరంగంలో అన్వేషిస్తే దీనికి సరైన సమాధానం లభిస్తుంది. బయట వెతికితే ఏమీ లభించదు .శంకరులు "అహం బ్రహ్మస్మి" అన్నారు. వెంటనే శిష్యులు కూడా "అహం బ్రహ్మస్మి" అన్నారు. మరి కొందరు అహంకారులు "అహం పరబ్రహ్మస్మి" అన్నారు.

ఇంకా కొందరు అహంకారులు "అహం పరాత్పర బ్రహ్మస్మి" అన్నారు. అనగా శంకరులు నేను బ్రహ్మము అనగా కొందరు శిష్యులు నేను బ్రహ్మమునే అనియు, మరి కొందరు శిష్యులు నేను బ్రహ్మము కన్న అధికమైన పరబ్రహ్మము అనియు, నేను పర బ్రహ్మము కన్న ఇంకా అధికమగు పరాత్పర బ్రహ్మమనియు అన్నారు. బ్రహ్మమగు శంకరులు చెప్పిన విషయాన్నిఎవరూ గ్రహించలేక పోయారు! ఈ తత్వసారాన్ని తెలుసుకోవాలంటే అహంకారాన్ని పూర్తిగా వదలివేయాలి! చాలా మంది అహంకారం, గర్వం ఒకటే అని అనుకుంటారు . గర్వం వేరు, అహంకారం వేరు. 'అహం' అన్నది 'నేను' అనే వ్యక్తిత్వ భావన ఎక్కువైతే వచ్చేది.

'నేను' కు మూలంలోకి వెళ్ళితే తప్ప 'అహం' అసలు స్వభావం తెలియదు.

' అహం బ్రహ్మస్మి ' అన్నారు పెద్దలు.' అహం ' అంటే 'ఆత్మ' అని వారి భావన. నిర్గుణబ్రహ్మస్థితి కలిగి 'సోహం' మంత్రమును శ్వాస, నిశ్వాసాల ద్వారా నిరంతరము జపించేవారికి ఆత్మతత్త్వము తెలుస్తుందని కొందరి అభిప్రాయం. 'సోహం' అనగా 'అదే నేను' అని అర్థం. 'అహం బ్రహ్మస్మి' అనే మహావాక్యానికి ఇది మంత్రరూపం. ఇది ప్రతివ్యక్తిలోను వారికి తెలియకుండా ఉఛ్వాసలో 'సో' అని, నిశ్వాసలో 'హం' అని నిత్య సాధన జరుగుతుంటుంది. దీన్నే'అజపాగాయత్రి' అని అంటారు.

పూర్వం కణాదుడనే తత్వవేత్త ఉండేవాడు. అతను ప్రతి పదార్థం అణువులతో నిర్మితమై ఉంటుందని, పదార్థాన్ని కోసినప్పుడు అణువులు విడిపోవడం వల్లే పదార్థం ముక్కలవుతుందని భౌతిక నిజాన్ని ఊహించాడు కానీ అతను కూడా భౌతికతకి వ్యతిరేకమైన ఆత్మని నమ్మాడు. ప్రతి పదార్థంలో ఆత్మ ఉంటుందని, పదార్థాన్ని కోసినప్పుడు

ఆత్మ కూడా ముక్కలవుతుందని నమ్మాడు. గ్రీక్ తత్వవేత్త అరిస్టాటిల్ ఆత్మకి కూడా చావు ఉంటుందని నమ్మాడు.

పదార్థం నశించినప్పుడు ఆత్మ కూడా నశిస్తుందని నమ్మాడు. ఆత్మని పదార్థం నుంచి వేరు చెయ్యలేము అని సూత్రీకరించాడు. "తానూ, దైవమూ ఒక్కటేనని, అలాంటి ప్రజ్ఞ కలిగినప్పుడు ఆ మనిషి దివ్యాత్మని అనుభవిస్తాడనే " ఆత్మ జ్ఞానాన్ని మహనీయులు కొందరు చెప్పారు..

ప్రతి మనిషిలోను భగవంతుడు కొలువై ఉంటాడు. అందుకే అన్నారు "అహం బ్రహ్మస్మి" అని !కానీ చాలా కొద్దిమంది మాత్రమే ఈ విషయాన్ని తెలుసుకుంటారు. సాధన చేసి అంధకారాన్ని పారద్రోలాలి! శ్రీకృష్ణ భగవానుడు, భగవద్గీతలో, ఆత్మ సిద్ధాంతాన్ని గురించి చెప్పాడు. ఆత్మ నాశనం కానిదని, శస్త్రం ఏదీ ఛేదించలేనిదని , అగ్ని దహించలేనిదని, నీరు తడపలేనిదని, వాయువు ఆర్పలేనిదని అని వివరించాడు.

అహం అనే మాటని "నేను" గా అనువదిస్తే వచ్చే అర్థం నేను బ్రహ్మని (ఇక్కడ బ్రహ్మ అనే మాట త్రిమూర్తుల్లో బ్రహ్మ కాదు, పరమ చైతన్యం) అని అర్థం! కాబట్టి ప్రతి ప్రాణి ఆ చైతన్యమే! దేవుడు మనలోనే ఉన్నాడు, మనం దేవుడిలో ఉన్నాం. ఆ దివ్య చైతన్యంలో మనం కూడా భాగం అవ్వటం గురించి సాధన చేయాలి.

ఆత్మ ఒక్కటే. అది పరిమితమైతే అహంకరణం, పరిమితం కానప్పుడు అది అనంతము, సత్యమూనూ అని శ్రీ రమణులు చెప్పారు. "నేనెవ్వరు?" అన్న విచారణా మార్గం సాధకులకు తెలియాలి. శివుడికి లింగభేదం లేదు. తనలో అటువంటి భేదాన్ని సృష్టించబోయిన మన్మథుడిని దహించాడు. కాముడిని జయించాడు. శివుడు అవసరమైతే విషం పుచ్చుకుంటాడు. సన్యాసిగా మన్మథుడిని కాల్చినవాడే, పార్వతిని వివాహమాడి

సంసారి అయ్యాడు.

మన్మథుడిని మళ్ళీ బ్రతికించాడు. ఈ భిన్న తత్వాల ఏకత్వమే అర్ధనారీశ్వర తత్వం. శివుడు తన దేహాన్ని (ప్రకృతిని) ఆలిగా చేసుకున్నాడు. శివపార్వతుల (దేహత్మల) కలయికే మానవుడు. అంతా నేనే అయినపుడు, ఇతరులను హింసించడమంటే, నన్ను నేను హింసించుకోవడమే అవుతుంది!

ఏదో కళ్లు మూసుకొని నేను అన్ని గంటలు, ఇన్ని గంటలు సాధన చేశాను అంటే కుదరదు గాక కుదరదు... అలాగే మౌనంగా ద్యానం చేస్తున్నాను అంటే ద్యానం పక్కున నవ్వుతుంది... ఎందుకంటే మౌనం అంటే మాట్లాడకుండా ఉండటం కాదు... మనసులో కూడా శూన్యం రావాలి, కావాలి.

# ఫ్లెక్సీకు బదులు వేరే బ్యానర్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు జివిఎంసి కమిషనర్ పి. రాజాబాబు ఆదేశాల ప్రకారం నగరంలో ప్లాస్టిక్ బ్యానర్లకు ప్రత్యామ్నాయంగా క్లాత్ బ్యానర్లనే వాడాలని అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసిరావు పేర్కొన్నారు. ఆయన కమిషనర్ ఆదేశాల ప్రకారం నగరంలోని ఫ్లెక్సీ ప్రింటర్ల యాజమానులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెసుకున్న నిర్ణయం మేరకు కమిషనర్ ఆదేశాల ప్రకారం ప్లాస్టిక్ బ్యానర్లు ముద్రణ నిలిపివేసి, ప్రత్యామ్నాయంగా క్లాత్ బ్యానర్లను ముద్రించి నగర పరిశుభ్రతతో పాటు పర్యావరణానికి సహకరించాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం మేరకు ఫ్లెక్సీ ప్రింటర్ల యజమాన్యులు క్లాత్ బ్యానర్లనే ముద్రించాలని, ప్లాస్టిక్ బ్యానర్లు ముద్రిస్తే వారిపై చట్ట ర్పకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్లాత్ బ్యానర్లు వ్యయం అధికమైనప్పటికీ నగర పరిశుభ్రత, పర్యావరణాన్ని దృష్టిలో వుంచుకొని క్లాత్ బ్యానర్లనే వాడాలని తెలిపారు. ఇప్పటికే సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను నగరం నుండి నిషేధించాలని, ప్రత్యామ్నాయంగా క్లాత్ బ్యాగులు ప్రజలు వాడుతున్నారని ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలు మనందరికీ తెలుసునని, ప్రజలలో ఇప్పటికే అవగాహన వచ్చిందని, మనం కూడా మారాలని లేకపోతె మన ముందు తరాల వారికి ఆరోగ్యకరమైన జీవనం ఇవ్వలేమని, ప్లాస్టిక్ వలన మానవ మనుగడతో పాటు జల జీవరాసులు, పశుపక్ష్యాదుల మనుగడ ప్రశ్నార్థకం అవుతందని, అందుకు సహకరించి మన విశాఖ నగరాన్ని దేశంలోనే ప్లాస్టిక్ ఫ్రీ సిటీగా ముందంజలో వుంచుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, ఫ్లెక్సీ ప్రింటర్ల యాజమానులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి విజయానికి కృషి చేయాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అధ్యక్షతన పార్లమెంట్ ఐ టి డి పి ,టీఎన్ఎస్ఎఫ్ సంయుక్త సమావేశం జరిగింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి గాడు చిన్ని కుమారి విజయానికి విస్తృతంగా పార్లమెంటు పరిధిలో ప్రచారం నిర్వహించి ఓటర్ నమోదు కార్యక్రమం జరపాలన్నారు.వచ్చే సంవత్సరం 2023లో ఎన్నికల జరిగే వరకు క్షేత్రస్థాయిలో సైనికుల వలె పనిచేయాలని నాగ జగదీష్ కోరారు. ఐ టి డి పి సభ్యులు సోషల్ మీడియాలో చురుకైన పాత్ర వహించాలని ప్రతిపక్షాల పోస్టులుపై వెంటనే స్పందించి దీటైన సమాధానాలతో ఎదుర్కోవాలని వచ్చే 2024 ఎన్నికల వరకు జగన్ రెడ్డి ప్రభుత్వం పై పోరాటాలు చేయాలని చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసే వరకు యువత ముందుండాలని ప్రభుత్వ వైఫల్యాలను సోషల్ మీడియా లో ఘాటుగా విమర్శలు చేయాలని అలాగే టిఎన్ఎస్ఎఫ్ జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజ ఇంజనీరింగ్ కళాశాలలో కమిటీలు ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని అన్నారు.అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్కువ మందిని ఓటర్లు గా నమోద చేయడానికి బాధ్యత తీసుకోవాలని గ్రాడ్యుయేట్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్స్ బీటెక్ ఎంటెక్ 2019 సెప్టెంబర లోపు ఓటర్లను గుర్తించి వారిని ఓటింగ్ కి వచ్చే విధంగా గురితరమైన బాధ్యతను టిఎన్ఎస్ఎఫ్ కమిటీ తీసుకోవాలని నాగ జగదీష్ విజ్ఞప్తిచేశారు.ఈ కార్యక్రమంలో పార్లమెంటు ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు ఐ టి డి పి పార్లమెంట్ అధ్యక్షులు భీమరిశెట్టి శ్రీనివాస్ టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పెద్దిరెడ్డి వెంకటరమణ మిడతాడా మణికంఠ మెలిపెద్ది సతీష్ జి రమేష్ బి శ్రీనివాస్ లోవరాజు పి శ్రీరామకృష్ణ జిహెచ్ కిషోర్ ఎం రాజు ఆర్ తరుణ్ ఎస్ ప్రసాద్ పిఎన్వి రమణ జి ప్రవీణ్ మీ ఎడ్ల గంగాధర్ రాపేటి గోపీనాథ్ బి.సురేష సిహెచ్ దేముడు నాయుడు జి వరాహ రాజమౌళి ఎమ్మెల్సీ ఎన్నికల పార్లమెంట్ పరిశీలకులు కొరుప్రోలు దేవి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు పరిసరాలలో పర్యటించిన ఎమ్మెల్యే



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా పాలనకు దేశమంతటా ప్రశంసలు లభిస్తున్నాయని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్లో అమలు చేస్తున్నటువంటి ప్రజా సంక్షేమ పథకాలు దేశంలోని మిగిలిన రాష్ట్రాలు కూడా అమలు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేయడం సంతోష దాయకమని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. పాడేరు మండలం గుత్తులపుట్టు గ్రామ సచివాలయం పరిధిలోని పనసపల్లి, గోమంగి, నేరడవలస గ్రామాల్లో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం 92 గడపలను ఆమె ఈరోజు సందర్శించారు. గడపగడపకు తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. దానిలో భాగంగా ఈ మూడేళ్లపాటు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. ప్రభుత్వం పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి ఇప్పటికీ సంక్షేమ పథకాలు అందినటువంటి వారి జాబితాను సేకరించి వాళ్ళు ఏ విధంగా ఈ పథకాలను పొందగలరో అన్న విషయాలపై అవగాహన కల్పించారు. అటువంటి వారికి గ్రామ సచివాలయ సిబ్బంది సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పాడేరు శాసనసభ్యులు శ్రీమతి కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గడపగడపకు వెళుతున్న తరుణంలో వివిధ పార్టీలకు చెందినటువంటి వ్యక్తులు కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల రూపంలో లబ్ధి పొందడం ఆ విషయం తనకు తెలియజేయడం చూస్తా ఉంటే జగన్మోహన్ రెడ్డి విజన్, సంక్షేమ పాలన ఎంత ఉత్తమంగా ఉందో అర్థం అవుతుందని ఆమె పేర్కొన్నారు. చెప్పడమే కాదు చేసి నిరూపించారని ప్రతిపక్ష పార్టీలకు చెందినటువంటి వ్యక్తులే తమకు ఈ ప్రభుత్వంలోని మాత్రమే సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పడం చూస్తుంటే నిజంగా సంతోషమేసిందని ఆమె పేర్కొన్నారు. ఇటువంటి ఉత్తమ ప్రభుత్వాన్ని కొనసాగించవలసిన అవసరం ఎంతైనా ఉందని మరోసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ని చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలే స్వయంగా చెబుతున్నారని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి : టీడీపీ



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాలమేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనిజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు ఆధ్వర్యంలో ఆరిలోవ ప్రాంతానికి చెందిన 9,10,11,12,13 వార్డు ల తెలుగుదేశం పార్టీ నాయకులకు తోటగరవు కార్యాలయం వద్ద టిడిపి నాయకులకు, కార్యకర్త లకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు . ఏరియా లో ఉన్న పట్టభద్రులను కలిసి ఓటును నమోదు చేయంచివలసిందిగా కోరారు. అలాగే ఎన్నికలకు సిద్ధం కావాలని టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గాడు చిన్నికుమారి లక్ష్మి ని భారీ మెజారిటీతో గెలిపించేలా కృషి చేయాలని కోరారు. అక్టోబర్ 2019 నాటికి డిగ్రీ పూర్తి చేసిన విద్యావంతులను కలిసి వారిని ఓటు హక్కును పొందెందుకు కావలసిన ఆన్ లైన్, ఆఫ్ లైన్ ల గూర్చి వివరించాలని. డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్, ఓటర్ కార్డు జెరాక్స్ లతో పాటు పాస్ పోర్ట్ ఫొటో కుడా తీసుకోని ఓటు వచ్చిన వారికి రిజిస్ట్రేషన్ చేయించాలని కార్యకర్తలను నాయకులను కోరారు. అనంతరం ఆరిలోవ ప్రాంతం లో ఉన్న అన్ని గవర్నమెంట్, ప్రైవేట్ స్కూల్స్, ఆఫీస్ లు, కాలేజీ లు సచివాలయం సిబ్బందిని కలిసి ఓటు హక్కును పొందాలని ఫామ్ 18 ను వారికి అందజేశారు . అలాగే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గాడు చిన్ని కుమారి లక్ష్మి కి ఓటు వేసి గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమం లో 12 వ ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు 9 వ వార్డు ఇంచార్జ్ ,నగర ఎస్సీసెల్ పార్లమెంటరీ అధ్యక్షుడు బుడుమూరి గోవింద్, 10 వ వార్డు నాయకులు రాజశేఖర్, 11 వ వార్డు రాగతి అచ్చుతరావు, 13 వ వార్డు ఇంచార్జి పాత్రి కొండధర్మారావు, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు 9,10,11,12,13 వార్డు ల ఇంచార్జి బోయి వెంకటరమణ, 12 వ వార్డు పరిశీలికులు కోట నరేష్, 10 వార్డు పరిశీలికులు ఎల్లపు శ్రీనివాసరావు వార్డు అధ్యక్షులు అక్కరమని రాంబాబు, గాడు అప్పలనాయుడు, ముగడ రాజారావు, గాడి సత్యం, పార్లమెంట్ ఆర్గనిజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు, మూది అప్పారావు, కృష్ణం రాజు, తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జ్ బాదరు బాలరాజు, ఎంపాడ శ్రీనివాస్ రెడ్డి, దబ్బి వెంకటరావు, భరత్, కేత సత్యనారాయణ, పేపర్ నాయుడు,సోనాపురము సుధాకర్, తేజ, దువ్వి తాతారావు, పరదేశి ఆనంద్, మద్దిల రాజేష్, చైతన్య, రాయి అప్పాజీ, సియ్యాద్రి శ్రీను ,5 వార్డు ల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆయ్యప్ప దేవాలయంలో నిత్యాన్నదానం ప్రారంభించిన ఎమ్.వి.ఆర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ వాణిజ్య వేత్త ముత్యాల గార్మెంట్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు సౌజన్యంతో గాంధీ మార్కెట్ వద్ద స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి అయ్యప్ప దేవాలయం లో అయ్యప్ప స్వాములకు నిత్యా అన్నదానం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రతిరోజు 125 మంది స్వాములకు అన్నదానం (బిక్ష) ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వామి సేవలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం దైవ కృప అన్నారు.

ఆయన దయతో మరిన్ని దైవ కార్యక్రమాలు చేయడానికి నిరంతరము కృషి చేస్తానన్నారు.

దేవస్థాన కమిటీ సభ్యులు కటకం లక్ష్మణరావు మాట్లాడుతూ వెంకటేశ్వరరావుఅనేక దేవాలయాలకు అందిస్తున్న సహకారం మహెూన్నతమైనదన్నారు. ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి మరిన్ని సేవా కార్యక్రమం చేసే విధంగా అయ్యప్ప స్వామి కరుణాకటాక్ష వీక్షణలు లభించాలని కోరారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయగా కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వామి భక్తులు, వెంకటేశ్వరరావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 30న అనకాపల్లిలో ఆర్టీఐ చట్టం అమలుపై సమావేశం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** 'సమాచార హక్కు (ఆర్టీఐ) చట్టం అమలువినియోగదారులు' అంశంపై ఈ నెల 30వ తేదీన ఆదివారం ఉదయం 9 గంటలకు అనకాపల్లిలోని శ్రీ గౌరీ గ్రంథాలయం హాలులో సమావేశం జరుగుతుందని పబ్లిక్ ఫోరం కో-ఆర్డినేటర్, ఆర్టీఐ చట్టం ఉద్యమకర్త కాండ్రేగుల వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాల పునర్విభజన నేపథ్యంలో అనకాపల్లి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాల ఆర్టీఐ చట్టం అమలు కోసం క్రియాశీలంగా పనిచేస్తున్న కార్యకర్తలు సమావేశానికి హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశానికి హాజరు కాదలచిన వారు ముందుగా 92471 66511 నెంబర్ను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో అనకాపల్లి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఆర్టీఐ చట్టం సెక్షన్ 4 (1) (బి)లోని 17 అంశాలకు సంబంధించిన ప్రభుత్వ శాఖ సేవలు, ఉద్యోగుల విధులు, బాధ్యతలు, ప్రజలపై ప్రభావం చూపే నిర్ణయ ప్రక్రియకు అనుసరించు పద్ధతులు, జవాబుదారీతనంకు ఉన్న మార్గాలు, శాఖ ఆధీనంలో వున్న పత్రాలు, సమాచారర, ప్రజలకు ప్రాతినిధ్యం కల్పించడానికి చేసిన ఏర్పాట్లు, పౌరులు సమాచారం పొందడానికి కల్పించిన సదుపాయాలు, దరఖాస్తుదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి సమావేశంలో చర్చించడం జరగనున్నదని కాండ్రేగుల వెంకటరమణ ఆ ప్రకటనలో తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే గొడ్డేటి దేముడుకి ఘన నివాళి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** కొయ్యూరు మండలం, శరభన్నపాలెం పంచాయితీ,స్వగ్రామమైన వెలగల పాలెంలో బుధవారం కుటుంబ సభ్యులు,కామ్రేడ్ దేముడు ఘాట్ వద్ద,అరకు ఎంపీ గొడ్డేటీ మాధవి ఆమె భర్త శివ ప్రసాద్ దంపతులు పూలమాల వేసి,వివిధ పార్టీల నాయకులు, అభిమానులు మధ్యన వర్ధంతి వేడుకలు. నిర్వహించారు.

ఈ సందర్భంగా అరకు ఎంపి గొడ్డేటి మాధవి మాట్లాడుతూ స్వర్గీయ మా తండ్రి గారైన "గొడ్డేటి దేముడు "ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ,ఆదివాసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని,నాన్న 1994 నుండి ఆయన చివరి శ్వాస వరకు గిరి ప్రజలకు అనేక సేవలందించారని,ప్రజల్లో ఆయనకున్న ఆదరణయే,2019 సార్వత్రిక ఎన్నికల్లో జగనన్న ఏరి కోరి మరి,మీ ముందుకు ఒక ఎంపీ అభ్యర్థిగా,నన్ను నిలబెట్టి పార్లమెంట్లో కూర్చోబెట్టారు అంటే కేవలం అది నాన్నగారికి ప్రజల్లో,ఆదరణ మంచితనమే అని అన్నారు.

నాన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్తారని తెలిపారు.

అనంతరం మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ శతక బుల్లి బాబు ,కొయ్యూరు జడ్పీటిసి వార నూకరాజు గారు,శరబన్నపాలెం సర్పంచ్ సత్యనారాయణ,ఎంపీటీసీ బిడిజన అప్పారావు,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కూడా సింహాచలం,యువనేత గొడ్డేటి మహేష్ బాబు,కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీపురం అర్బన్ హౌసింగ్ నిర్మాణాలపై సమీక్ష



గృహ నిర్మాణాల పురోగతి మరియు నిర్మాణాలు వేగవంతంపై బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇంచార్జీ కలెక్టర్ అధ్యక్షతన ఆర్డీవో మరియు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం అర్బన్ ఇల్ల నిర్మాణం వేగవంతం, అర్హులకు ఇల్ల స్థలాలు సమకూర్చడం వంటి సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్, అధికారుల దృష్టికి తీసుకు వచ్చిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గల పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో ఇప్పటికే ఏర్పాటు చేసిన 17 జగనన్న లేఔట్లలో జరుగుతున్న హౌసింగ్ శాఖ అధికారులతో కలిసి జరుగుతున్న గృహ నిర్మాణ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యేఅలజంగి జోగారావు ముఖ్య అతిథులుగా పాల్గొని పురపాలక సంఘంలో జరుగుతున్న ఇల్ల నిర్మాణాలు వెంగ వంతం చేసేందుకు మరియు ఇల్ల పట్టాలు అందచేసి ఇంకా స్థలాలు చూపని వారికి జగనన్న లేఔట్లలో కాళీగా ఉన్న సైట్లను చూపించి ఇల్ల నిర్మాణం వేగవంతం చేయాలని, అలానే ఇంకా సుమారుగా 1300 వందల మందికి పైగా అర్హులకు ఇల్ల స్థలాలు ఇంకా ఇవ్వాల్సి ఉన్నందుకు అందుకు అవసరం అయినా స్తల సేకరణ చేసేందుకు చర్యలు తీసుకోవాలి అని ఎమ్మెల్యే అధికారులను కోరడం జరిగినది.అలానే ఇల్ల స్థలాలు, ఇల్లు మంజూరు చేసి ఇంకా నిర్మాణం చేపట్టని వారి వద్ద నుంచి వివరణ తీసుకుని వారు నిర్మాణాలకు సిద్ధంగా లేకపోతే వాటిని అర్హత కలిగి నిర్మాణాలకు సిద్దంగా ఉన్న వారికి అందచేయాలని ఎమ్మెల్యే కోరడం జరిగినది. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ఎవరైతే ఇల్ల నిర్మాణాలకు సంసిద్ధంగా లేరో వారి వద్ద నుంచి విల్లింగ్ లెటర్ తీసుకుని అలాంటి వ్వాటిని మిగతా అర్హులకు అందచేసేలా కార్యాచరణ సిద్ధం చేసి ముందుకు వెళ్ళాలని జెసి అధికారులకు ఆదేశించడం జరిగినది. ఈ సమీక్షలో ఇంచార్జి కలెక్టర్ ఓ ఆనంద్, ఆర్డీఓ జే వెంకట్రావు, మున్సిపల్ కమిషనర్ రామప్పలనాయుడు, హౌసింగ్ డిఈ అర్ ఐవి ప్రసాద్ బాబు, ఏఈ అనంత్, ఏంఅర్ఓ సివన్నారాయన, సూపరెండెంట్ జీ శ్రీరామ్మూర్తి, ప్రజా ప్రతినిధులు వార్డు కౌన్సిలర్ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ది ఎబిలిటీ పీపుల్, జి వి ఎం సి మరియు సక్షమ్ విశాఖపట్నం వారు ఆధ్వర్యంలో ఈరోజు అనగా 26/10/2022 న ఉదయం 9 గంటలకు కంటి వైద్య శిబిరం ప్రారంభించారు విశాఖపట్నం దక్షిణ శాసనసభ సభ్యులు వాసుపల్లి గణేష్ గారు ,31 వ వార్డు కౌన్సిలర్ బిపిన్ కుమార్ ,సక్షమ్ విశాఖపట్నం సెక్రటరీ వై శ్రీధర్, గ్రామ పెద్దలు మరియు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఉచిత కంటి వైద్య శిబిరానికి కంటి సమస్య ఉన్నవారు 143 మందికి పరీక్షలు నిర్వహించగా వారిలో 61 మందికి కంటి సమస్య ఉన్నట్టు విజన్ ట్రీ వైద్యుల బృందం డాక్టర్ సుధాకర్ నాయుడు గారు పరీక్షించారు.

ఈ కంటి సమస్యలు ఉన్నవారికి ఆపరేషన్లు మరియు ఇతర కంటి వైద్యాల నిమిత్తం ఈ వారంలో ఒకరోజు విజన్ ట్రీ ఆసుపత్రికి ఉచితంగా తీసుకువెళ్లి ఆపరేషన్ అనంతరం తమ స్వగృహల యందు వాళ్ళని పంపించే బాధ్యత పూర్తిగా డి ఎబిలిటీ పీపుల్స్ సంస్థ వ్యవస్థాపకులు శ్రీ దిలీప్ కుమార్ పాత్రో గారు, విజయ శంకర్ గారు ఈ కార్యక్రమ ఏర్పాట్లు మరియు నిర్వహించినట్లు ప్రతి నెల మొదటి వారం ఉచిత కంటి వైద్యం శిబిరం నిర్వహిస్తున్నట్లు సక్షమ విశాఖపట్నం కోఆర్డినేటర్ ముత్యాల నాయుడు గారు తెలియజేశారు

# సంపూర్ణ కార్తీక మహాపురాణం

## (నిత్య పారాయణ గ్రంథము)

(నిన్నటి తరువాయి)

**రెండవరోజు పారాయణము**

బ్రహ్మర్షియైన శ్రీ వశిష్ఠ మహర్షి రాజర్షి యైన జనకునికి ఇంకా ఇలా చెప్పసాగాడుబీ 'రాజా! స్నాన దాన జప తపాలలో దేవినిగానీ, ఈ కార్తీకమాసంలో ఏ కొద్దిపాటిగా ఆచరించినప్పటికీ కూడా - అది అక్షయమైన ఫలాన్నిస్తుంది. ఎవరైతే సుఖలలాసులై శరీర కష్టానికి జడిసి కార్తీక వ్రతాన్ని ఆచరించరో - అటువంటి వాళ్లు వంద జన్మలు కుక్కలుగా పుడతారు.

శ్లో॥ పౌర్ణమ్యం కార్తీ కేమాసి స్నానాందీస్తు నాచరన్ ।

కోటిజన్మసు చండాలయోనౌ సంజాయతే నృప ॥

శ్లో॥ క్రమాద్యోనౌ సముత్పన్నో భవతి బ్రహ్మరాక్షసః ।

అత్రై వోదాహరంతీ మ మితిహాసం పురాతనమ్ ॥

**భావం:** కార్తీక పౌర్ణమినాడు, స్నాన దాన జపోపవాసాలలో ఏ ఒక్కటీ కూడా ఆచరించని వాళ్లు కోటి పర్యాయాలు చండాలపు యోనులలో జన్మించి, తుదకు బ్రహ్మరాక్షసులుగా పరిణమిస్తారు. ఇందుకు ఉదాహరణంగా ఒక గాథను చెబుతాను విను.

**తత్వనిష్ఠోపాఖ్యానము:**

అతి పూర్వకాలంలో ఆంధ్రదేశంలో తత్వనిష్ఠుడనే బ్రాహ్మణుడు వుండేవాడు. సకల శాస్త్ర పారంగతుడు, అసత్యములను పలుకని వాడూ, అన్ని భూతముల యందునూ దయాళువూ, తీర్థాటన ప్రియుడూ అయిన ఆ విప్రుడు ఒకానొక తీర్థయాత్రా సందర్భముగా ప్రయాణిస్తూ

మార్గమధ్యములో గోదావరీ తీరానగల ఒకానొక ఎత్తయిన మర్రి చెట్టు మీద - కారు నలుపు కాయచ్ఛాయ గలవాళ్లూ, ఎండిన డొక్కలు కలవాళ్లూ, ఎర్రని నేత్రములు - గడ్డములూ కలవాళ్లూ, గుచ్చుబడిన ఇనుపతీ గెలకు మల్లే పైకి నిక్కి వున్న తలవెంట్రుకలతో, వికృత వదనారవిందాలతో, కత్తులూ, కపాలాలూ ధరించి, సర్వజీవ భయంకరులుగా వున్న ముగ్గురు బ్రహ్మరాక్షసులను చూశాడు. ఆ రాక్షసుల వలన భయము చేత ఆ మర్రి చెట్టు నాలుగు వైపులా కూడా పన్నెండు మైళ్ల దూరంలో ఎక్కడా ప్రాణి సంచారమనేదే వుండేది కాదు. అటు వంటి భయంకర స్వరూపులైన ఆ రాక్షసులను అల్లంత దూరము నుంచే చూసిన తత్వనిష్ఠుడు అదిరిపడ్డాడు. దానితో బాటే ఆ రాక్షసులు కూడా తనను చూడటంతో మరింత భయపడినవాడై - శోకాకుల చిత్తముతో శ్రీహరిని స్మరించసాగాడు.

**తత్వనిష్ఠుడి శరణాగతి**

**శ్లో॥ త్రాహి దేవేశ లోకేశ! త్రాహి నారాయ ణావ్యయ సమస్త భయవిధ్వంసిన్/ త్రాహిమాం శరణాగతం వ్యాసం పశ్యామి దేవేశ! త్వత్తోహం జగదీశ్వర ॥**

అంటే - "దేవతలకూ, లోకాలకూ కూడా యజమానివయిన వాడా! నారాయణా! అవ్యయా!! నన్ను కాపాడు. అన్నిరకాల భయాలనూ అంతము చేసేవాడా! నిన్నే శరణుకోరుతున్న నన్ను రక్షిం చు. ఓ జగదీశ్వరా! నువ్వు తప్ప ఇంకొక దిక్కు ఎరుగని వాడను. నన్ను కాపాడు రక్షించు" అని ఎలుగెత్తి స్మరించుచు రాక్షస భయముతో అక్కడ నుంచి పారిపోసాగాడు. అతనిని పట్టి వధించాలనే తలంపుతో ఆ రాక్షసత్రయము అతని వెనుకనే పరుగెత్తసాగినది. రక్కసులా పారునికి చేరువవుతున్న కొద్దీ, సాత్వికమైన విప్ర తేజస్సు కంటబడటం వలనా - తెరిపి లేకుండా అతనిచే స్మరించబడుతూన్న హరినామము చెవులబడుట వలనా - వెంటనే వారికి జ్ఞానోదయమయింది. అదే తడవుగా ఆ బాపనికి ఎదురుగా చేరుకొని, దండ ప్రణామాలాచరించి, అతనికి తమ వలన కీడు కలుగబోదని నమ్మబలికి, 'ఓ బ్రాహ్మణుడా! నీ దర్శనముతో మా పాపాలు నశించిపోయాయి. అని పునః పునః నమస్కరించారు. వారి నమ్రతకు కుదుట పడిన హృదయముతో - తత్వనిష్ఠుడు 'మీ రెవరు? చేయరాని పనులు వేనిని చేయడం వలన ఇలా అయిపోయారు? మీ మాటలు వింటుంటే బుద్ధిమంతుల్లా వున్నారు. మరి ఈ వికృత రూపాలేమిటి? నాకు వివరముగా చెప్పండి. మీ భయ బాధావళి తొలగే దారి చెబుతాను' అన్నాడు.

**ద్రావిడుని కథ:**

పారుని పలుకులపై, ఆ రక్కసులలో ఒకడు



తన కథనిలా వినిపించసాగాడు. 'విప్రోత్తమా! నేను ద్రావిడుడను. ద్రవిడ దేశమందలి మంథరమనే గ్రామాధికారినైన నేను, కులానికి బ్రాహ్మణుడనే అయినా - గుణానికి కుటిలుడనీ, వంచనామయ వచః చమత్కారుడినీ అయి వుండేవాడిని. నా కుటుంబ శ్రేయస్సుకై, అనేక మంది విప్రుల విత్తాన్ని హరించాను. బంధువలకుగాని, బ్రాహ్మణులకు గాని ఏనాడూ పట్టెడన్నమయినా పెట్టి ఎరుగను. నయవంచనలతో బ్రాహ్మణ ధనాన్ని అపహరించడం చేత నా కుటుంబము నాతో సహా ఏడు తరాల వాళ్లు అధోగతుల పాలయిపోయారు. మరణానంతరము దుస్సహమైన నరకయాతనలు అనుభవించి చివరికిలా బ్రహ్మరాక్షసుడనయ్యాను. కృపాయత్త చిత్తుడవై - నాకు ముక్తినిచ్చే యుక్తిని చెప్పు' అన్నాడు.

**ఆంధ్రదేశీయుని గాథ:**

రెండవ రాక్షసునిలా విన్నవించుకోసాగేడు - 'ఓ పవిత్రుడా! నేను ఆంధ్రుడను. నిత్యమూ నా తల్లిదండ్రులతో కలహించుచు, వారిని దూషించుచు వుండే వాడిని. నేను నా భార్యాపిల్లలతో మృష్టాన్నాన్ని తింటూ, తల్లిదండ్రులకు మాత్రం చద్ది కూటిని పడవేసే వాడిని. బాంధవ బ్రాహ్మణ కోటి కేనాడూ ఒక పూటయినా భోజనము పెట్టక - విపరీతముగా ధనార్జన చేసి ఆ కావరముతో బ్రతికే వాడిని. ఆ శరీరము కాలం చేశాక నరకానపడి ఘోరాతి ఘోరమైన బాధలనుభవించి చివరికి ఇక్కడిలా పరిణమించాను. ఆ ద్రావిడునికివలెనే - నాకు కూడా ముక్తి కలిగే దారిని బోధించుము' అని అన్నాడు.

**పూజారి కథ:**

అనంతరం మూడవ రాక్షసుడు ముందరకు వచ్చి ఇలా మొర పెట్టనారంభించాడు. 'ఓ సదాచార సంపన్నుడా! నేను ఆంధ్రదేశపు బ్రాహ్మణుడను. విష్ణ్వాలయంలో పూజారిగా వుండేవాడిని. కాముకుడనూ, అహంభావినీ, కఠినవచస్కుడనీ అయిన నేను - భక్తులు స్వామి వారికి అర్పించే కైంకర్యాలన్నిటినీ - నా వేశ్యలకు అందచేసి, విష్ణు సేవలను సక్రమముగా చేయక గర్వముతో తిరి గేవాడిని. తుదకు గుడి దీపాలలో నూనెను కూడా హరించి, వేశ్యలకు ధారపోసి వారితో సంభోగ సుఖములనుభవించుచు పాపపుణ్య విచక్షణా రహితుడనై ప్రవర్తించేవాడిని. ఆ నా దోషాలకు ప్రతిఫలంగా నరకమును చవి చూసి, అనంతరము ఈ భూమిపై నానావిధ హీన యోనులలోనూ, నానా నీచ జన్మలనూ ఎత్తి కట్టకడకీ బెట్టిదయిన బ్రహ్మరాక్షసునిగా పరిణమించాను. ఓ సదాయుడా!

నన్ను మన్నించి - మరలా జన్మించే అవసరం లేకుండా - మోక్షాన్ని పొందే మార్గాన్ని ప్రవచించవయ్యా' అని ప్రార్థించాడు.

**బ్రహ్మరాక్షసులు ఉత్తమ గతి పొందుట:**

తమ తమ పూర్వ భవకృత మహాఘరాశికి - ఎంతగానో పశ్చాత్తాప పడుతూన్న ఆ రక్కసులకు అభయమిచ్చి 'భయపడకండి - నాతో కలిసి కార్తీక స్నానానికి రండి. మీ సమస్త దోషాలూ నశించిపోతాయి' అని చెప్పి వారిని తన వెంట బయలు దేర దీశాడా బ్రాహ్మణుడు.

అందరూ కలిసి కావేరీ నదిని చేరారు. అక్కడ తత్వనిష్ఠుడు - బ్రహ్మరాక్షసుల నిమిత్తమై సంకల్పం చేసి తాను స్వయముగా ముందు స్నానం చేసి, పిమ్మట రక్కసుల చేత కూడా స్నానం చేయించాడు. అనంతరము -

**శ్లో ॥ అముకానాం బ్రహ్మరాక్షసత్వ నివారణార్థం । అస్యాం కావేర్యాం - ప్రాతః స్నాన మహం కరిష్యే ॥**

అనే సంకల్పములతో అతడు విధివిధానముగా స్నానం చేసి, తత్ఫలాన్ని బ్రహ్మరాక్షసులకు ధారపోయగా - వారు విగతదోషులూ - దివ్యవేషులూ అయి తక్షణమే వైకుంఠానికి ప్రయాణమయ్యారు.

విదేహరాజా! అజ్ఞానము వలన కాని, మోహ - ప్రలోభావల వలన గాని, ఏ కారణము చేతనైనా గాని - కార్తీక మాస సూర్యోదయ కాలాన కావేరీ నదిలో స్నానమాచరించి, విష్ణువును పూజించిన వాళ్లకు నిస్సందేహముగా పది వేల యజ్ఞాలు చేసిన ఫలము కలుగుతుంది. అందువల్ల - ఏదో ఒక ఉపాయం చేసైనా సరే కార్తీకంలో కావేరీ స్నానమును తప్పకుండా చేయాలి. కావేరీలో సాధ్యము కాకపోతే గోదావరిలోనైనా, మరెక్కడయినా సరే - ప్రాతః స్నానం మాత్రం చేసి తీరాలి. అలా ఎవరైతే కార్తీక

దా మోదర ప్రీతిగా ప్రాతః స్నానము చేయరో, వాళ్ల పది జన్మలు చండాలపు యోనులలో పుట్టి, అనంతరము ఊరపందులుగా జన్మిస్తారు సుమా! కాబట్టి - ఎటువంటి మీమాంసతోటీ నిమిత్తం లేకుండా స్త్రీలుగాని, పురుషులుగాని కార్తీక మాసంలో తప్పనిసరిగా ప్రాతః స్నానం ఆచరించాలి.

**చతుర్థాధ్యాయము:** జనకుడు అడుగుతున్నాడు: "హే బ్రహ్మర్షీ! నువ్వింతవరకూ కార్తీక మహాత్మ్యాన్ని అసాధారణ ధోరణిలో చెప్పావు. అయితే ఏ సంకల్పంతో ఈ వ్రతం ఆచరించాలో - ఏఏ దానాలు చేయాలో కూడా తెలియజేయి."

**వశిష్ఠ ఉవాచ:**

అన్ని పాపాలనూ మన్ను చేసేదీ, పుణ్యాలను అగణ్యాలుగా మార్చేదీ అయిన ఈ కార్తీక వ్రతానికి ఫలానా 'సంకల్పము' అనేది హాస్యాస్పదమయిన విషయము.

ఈ కార్తీక వ్రతం ఆచరించడం వలన నశించనంతటి పాపం అనేది ఇంకా ఈ ప్రపంచంలో పుట్టనే లేదు.

**అందువల్ల వ్రత ధర్మాలనూ, తత్ఫలాలనూ చెబుతాను విను.**

కార్తీకమాసపు సాయంకాలము శివాలయములో దీపారాధన చేయడం వలన అనంతమైన ఫలము వస్తుంది. శివాలయ గోపురద్వార, శిఖరాలయందుగానీ - శివలింగ సన్నిధినిగానీ దీపారాధన చేయడం వలన అన్ని పాపాలూ అంతరించిపోతాయి. ఎవరయితే కార్తీకములో శివాలయములో ఆవునేతితోగాని, నువ్వులనూనెతో గాని, ఇప్ప-నారింజనూనెలతో గాని దీప సమర్పణ చేస్తారో -వాళ్లు ధర్మవేత్తలవుతారు. ఆఖరికి ఆముదపు దీపాన్నయినా సమర్పించిన వాళ్లు అత్యంత పుణ్యవంతులవుతారు. కనీసము, కాంక్షతో గాని - నలుగురి నడుమా బడాయి కోసం గానీ దీపాన్నిచ్చే వాళ్లు కూడా శివప్రియులవుతారు. ఇందుకు ఉదాహరణగా ఒక చిన్న కథ చెబుతాను విను.

**కార్తీక దీపారాధనా మహిమ**

పూర్వము పాంచాల దేశాన్ని పరిపాలించే మహారాజొకడు, కుబేరుని మించిన సంపద కూర్చుకుని వున్నా, కుమారులు లేని కారణంగా క్రుంగిపోయిన వాడై, కురంగపాణికై తపస్సుకు కూర్చున్నాడు. మధ్యకాలంలో అటుగా వచ్చిన పిప్పలుడనే ముని - అతని తపస్సుకు కారణమడిగి తెలుసుకుని, 'ఓ రాజా! ఈ మాత్రపు కోరికకు తపస్సుతో పని లేదు. కార్తీక మాసములో శివప్రీతిగా వ్రతమాచరించి, బ్రాహ్మణులను దీపదాన దక్షిణలతో సంతోష పెట్టు. అలా చేస్తే - నీకు తప్పక పుత్రక సంతానము కలుగుతుందని చెప్పాడు. ఋషి వాక్యమును శిరోధార్యముగా తలచి - ఆ పాంచాలుడు తన పట్టణము చేరి,

కార్తీక వ్రతమాచరించి, శివప్రీతికై బ్రాహ్మణులకు దీపదానములను చేశాడు. తత్ఫలముగా మహారాణి నెల తప్పి, యుక్తకాలములో పురుష శిశువును ప్రసవించింది. రాజ దంపతులు ఆ శిశువుకి 'శత్రుజిత్తు' అని పేరు పెట్టారు.

**శత్రుజిత్తు చరిత్రము:**

ఆ శత్రుజిత్తు దినదిన ప్రవర్థమానుడై పెరిగి, యువకుడై, వీరుడై వేశ్యాంగనా లోలుడై, అప్పటికీ తృప్తి చెందక, పరస్త్రీరక్తుడై, యుక్తాయుక్త విచక్షణా నాస్తికుడై, శాస్త్ర ధిక్కారియై, వర్ణసంకర కారకుడై హితవు చెప్పవచ్చిన వారిని చంపుతానని బెదరించుచు, స్వేచ్ఛాచారియై ప్రవర్తింపసాగేడు. అటు వంటి సందర్భంలో - సౌందర్యరాశి సింహమధ్యమా, అరటి దోనెల వంటి తొడలు గలదీ, పెద్ద పెద్ద పిరుదులూ, కుచాలూ, కన్నులు కలదీ, చిలుకవలే చక్కని పలుకులు గలదీయైన ఒక బ్రాహ్మణ పత్ని తారసిల్లింది. శత్రుజిత్తు ఆమె పట్ల మోహితుడయ్యాడు. అనుపమాన సౌందర్య, శౌర్య, తేజో విరాజితుడైన ఈ యువరాజు పట్ల ఆ బాపనిది కూడా మోజు పడినది. తత్కారణముగా - ఆమె రోజూ రాత్రి తన భర్త నిద్రపోగానే - సంకేత స్తలంలో రాజకుమారుని కలిసి - సురత క్రీడలలో సుఖించేది. రంకూ-బొంకూ దాగవు గదా! ఏదో విధంగా ఈ సంగతి ఆ బాపని దాని భర్తకు తెలిసిపోయినది. అది మొదలు అతనొక కత్తిని ధరించి - ఈ రంకు జంటను ప్రత్యక్షంగా చూసి, వారి గొంతు ఉత్తరించాలని తిరుగుతున్నాడు. మహాకాముకురాలయిన జారిణిగాని, ఆ శత్రుజిత్తుగాని ఈ సంగతి ఎరుగరు.

రోజులిలా గడుస్తూ వుండగా ఒకానొక కార్తీక పౌర్ణమి సోమవారం నాడు రాత్రి ఆ కాముకులు తమ సురత క్రీడలకై ఒకానొక శిథిల శివాలయాన్ని సంకేత స్థానముగా ఎంచుకున్నారు. అపరరాత్రి వేళ వాళ్లు అక్కడ కలుసుకున్నారు. గర్భగుడిలో అంతా చీకటిగా వుంది. ఆ బాపనిది తన చీర చెంగు చింపి వత్తిని చేసింది. రాజకుమారుడు ఎక్కడినించో ఆముదమును తెచ్చాడు. ఇద్దరూ కలిసి అక్కడి ఖాళీ ప్రమిదలో ఆ రెంటినీ జోడించి దీపం పెట్టారు. ఆ దీపపు వెలుగులో ఒకరి అందాలొకరు చూసుకుంటూ సంభోగములో లీనమయ్యారు.

ఈ విషయాన్ని ఆ బావన దాని మొగుడెలాగో తెలుసుకున్నాడు. కత్తి పట్టుకుని వచ్చాడు. ముందుగా శత్రుజిత్తునీ, అనంతరం తన భార్యనూ తెగనరికి - తాను కూడ ఆ అదే కత్తితో పొడుచుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ విధంగా వాళ్లు ముగ్గురూ ఆ రాత్రి అక్కడికక్కడే విగతజీవులు కాగానే - పాశహస్తులైన యమదూతలూ - పవిత్రాత్ములైన శివదూతలూ - ఒకేసారి అక్కడకు చేరారు. శివదూతలు రాకుమారుడినీ, రంకులాడినీ తమ విమానంలో కైలాసానికి తీసుకుపోసాగారు. యమదూతలు అమాయకపు బాపడిని తమతో నరకము వైపు లాగుకొని పోసాగారు. అందుకచ్చెరుపడిన పారుడు - "ఓ శివదూతలారా! కాని పని చేసిన వారికి

కైలాసభోగము - నా వంటి సదాచారుడికి నరక యోగమునా?' అని ప్రశ్నించగా, అందులకా శివదూతలు - 'వీరెంత పాపాత్ములయినా - ఈ రోజు కార్తీక పూర్ణిమ సోమవారం కాబట్టి, శివాలయములో - అందునా - శిథిలాయములో శివలింగమునకు ఎదురుగా దీపారాధన చేశారు గనక, వారి పాపాలూ, నేరాలూ నశించి పుణ్యాత్ములయ్యారు. ఏ కారణం చేతనైనా సరే కార్తీక మాసములో అందునా పౌర్ణమినాడు, పైగా సోమవారమునాడు దేవాలయములో దీపారాధనము చేయడం వలన అత్యధిక పుణ్యాత్ములైన వీళ్లని పాపకర్ములుగా భావించి చంపిన కారణంగా నువ్వు పుణ్య హీనుడివీ, పాపాత్ముడివీ అయ్యావు. అందుకే, నీకు నరకము - వీరికి కైలాసములి అని చెప్పారు.

బ్రాహ్మణుడికీ, శివపారిషదులకూ జరిగిన ఈ సంభాషణను విన్న శత్రుజిత్తు తాను కలుగ చేసుకుని, 'అయ్యలారా! దోషులము మేమైయుండగా, మాకు కైవల్యమిచ్చి మమ్మల్ని చంపి పుణ్యాత్ములను చేసిన ఆ అమాయకుడిని నరకానికి పంపడం భావ్యము కాదు. కార్తీక మాసము దొడ్డదయితే, అందునా పౌర్ణిమ గొప్పదయితే, సోమవారము మరీ ఘనమియనద యితే, దీపారాధాన మరీ పుణ్యకరమైనదయితే మాతో బాటే కలసి మరణించిన ఆ బాపనికి కూడా కైలాసమీయక తప్ప 'దని వాదించడం జరిగింది. తత్ఫలముగా - శత్రుజిత్తు తానూ, తన ప్రియురాలూ ఆచరించిన వత్తీ, తైలముల పుణ్యము తాముంచుకుని, ఆ దీపమును వెలిగించిన పుణ్యమును బ్రాహ్మణునకు ధారపోయగా, శివదూతలా విప్రుని కూడా యమదూతల నుండి విడిపించి - తమతో కైలాసానికి తీసికొని వెళ్లారు.

కాబట్టి, ఓ మిథిలా నగరాధీశ్వరా! కార్తీక మాసములో తప్పనిసరిగా - శివాలయములో గాని, విష్ణ్వాలయంలో గాని దీపారాధన చేసి తీరాలి. నెల పొడుగునా చేసిన వాళ్లు జ్ఞానులై, తద్వారా మోక్షాన్ని పొందగలుగుతారు. అందునా, శివాలయములో చేసిన దీపారాధన నిరంతర మోక్ష ప్రదాయినిగా గుర్తించు. నా మాట విని - కార్తీక మాసము నెల పొడుగునా నువ్వు శివాలయములో దీపారాధన చెయ్యి.

**ఏవం శ్రీస్కాంద పురాణాంతర్గత కార్తీక మహత్యమందు చతుర్థాధ్యాయ స్సమాప్తః**

**-: రెండవరోజు పారాయణము సమాప్తము:**

# చలికాలంలో నెయ్యి తినొచ్చా..



చలికాలంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. ఎన్ని తీసుకున్నా కొన్నిసార్లు పెరిగిన చలితో దగ్గు, జలుబు, జ్వరం వంటివి వస్తాయి. మరి అలాంటప్పుడు ఎలాంటి ఫుడ్ తినాలి.. ఏ టైమ్‌లో ఏం తింటే మంచిదో..

సజ్జ పిండి, జొన్న పిండి, మక్క పిండి, బార్లి పిండి, రాగిపిండులతో రొటీ చేసుకుని ఇష్టమైన పచ్చళ్ళతో తినండి. వీటి వల్ల మీకు ఎంతో మంచిది. అదే విధంగా, పప్పులో పెసరపప్పు చాలా మంచిది. దీనిని హల్వా కూడా చేసుకుని తినొచ్చు. వీటి వల్ల అదనపు లాభాలు కూడా ఉన్నాయి. కాబట్టి రెగ్యులర్‌గా వీటిని తినడం చాలా మంచిది.

**కూరగాయలు..** క్యారెట్స్, ఉల్లిపాయలు, బచ్చలికూర, పచ్చి బటానీలు, ఉసిరికాయలు చలికాలంలో ఆరోగ్యంగా, వెచ్చగా ఉంచేందుకు సాయపడతాయి. ఈ ఆహారాల్లో బీటా కెరోటిన్, విటమిన్ సి వంటి పుష్కలమైన పోషకాలు ఉంటాయి. వీటిని పప్పులు, కూరగాయలు, సూప్స్‌లా చేసుకుని తీసుకోవడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి.

**తులసి..** తులసి, అల్లంతో చేసి వేడి టీకి మించినది ఏం లేదని చెప్పొచ్చు. భారతీయ సంప్రదాయంలో, ఆయుర్వేదం దాని ప్రయోజనాల కారణంగా తులసిని పవిత్రమైనదిగా భావిస్తారు. తులసిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ బయోటిక్, యాంటీ వైరల్ గుణాలు ఎక్కువగా ఉన్నాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు సాయపడతాయి. మీరు ఈ హెర్బ్‌ని మీ టీలో మాత్రమే కాకుండా, సలాడ్స్, డిప్స్‌లో కూడా వాడొచ్చు. మరోవైపు, అల్లంని టీ నుంచి ఆహారం వరకు వాడొచ్చు. దీంతో మీ గొంత సమస్యలు దూరమవుతాయి.

**మసాలాలు..** ప్రతిసారి భోజనంలో మసాలా వేయడం మనకి అలవాటు. ఇవి రుచిని మాత్రమే కాదు ఆరోగ్యాన్ని కూడా ఇస్తాయి. ఆవాలు, ఇంగువ, నల్ల మిరియాలు, మెంతులు, జీలకర్ర ఇవన్నీ కూడా చలికాలంలో వచ్చే ఫ్లూ, జలుబును దూరం చేస్తాయి. వెజిటేబుల్, చికెన్సూప్ వంటి ఫ్లూయిడ్స్ కూడా అదే విధంగా పనిచేస్తాయి. ఉల్లిపాయలు, మిరియాలు, మసాలా వేసిన సూప్స్ జీర్ణక్రియను వేగవంతం చేస్తాయి. మూసుకుపోయిన ముక్కు నాసికా భాగాలను తెరిచేలా చేస్తాయి. ఇవే కాకుండా, రోటీ పప్పు కూడా చాలా మంచివి. అదే విధంగా పప్పులో మెంతులు, మెంతి పొడి వేయడం వల్ల ఆకలి పుట్టడమే కాకుండా, శరీరంలో వేడి కూడా పుడుతుంది.

**డ్రై ఫ్రూట్స్..** మనలో చాలా మంది ఉదయాన్నే గోరువెచ్చని పాలు తీసుకుంటారు. మధ్యాహ్నం మీ బాడీని వెచ్చగా ఉంచేందుకు మీ బ్రేక్‌ఫాస్ట్లో బాదం, వాల్‌నట్స్, పిస్తా వంటి నట్స్ యాడ్ చేసుకోవచ్చు. దాలియా, వోట్స్‌తో నట్ కాంబినేషన్ బావుంటుంది. అప్రికాట్స్, ఎండుద్రాక్ష, ఫిగ్స్‌ని కూడా యాడ్ చేసుకోవచ్చు. వీటి వల్ల ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు.

**నెయ్యి..** నెయ్యి తింటే లావు అవుతామన్న అపోహ ఉంది. ఇది ఎంతమాత్రం నిజం కాదు. నెయ్యి ఆరోగ్యకరమైన కొవ్వు అని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది మీ శరీరంలోని చెడు కొవ్వుని తగ్గించి మీ బాడీని టోన్ చేస్తుంది. ప్రతిరోజు ఓ టేబుల్ స్పూన్ నెయ్యితో తీసుకోవడం వల్ల బరువు కంట్రోల్‌లో ఉండడమే కాకుండా చర్మం మెరుస్తుంది.

# బ్రకోలితో కేన్సర్, డయాబెటిస్‌కు చెక్



చలికాలం రాగానే ఆకుపచ్చ కాయగూరల వినియోగం పెరుగుతుంది. అయితే పర్పుల్ క్యాబేజ్ మీకు అందుబాటులో ఉంటే వెంటనే మీ డైట్‌లో చేర్చేయండి. ఆరోగ్యపరంగా మీరు ఊహించని లభాలు కలుగుతాయి.

చెడు ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారణంగా ఎన్నో రకాల వ్యాధులు చుట్టేస్తుంటాయి. ఈ వ్యాధుల్లో ముఖ్యమైంది స్థూలకాయం. ఎన్నిరకాలుగా ప్రయత్నించినా కొంతమంది స్థూలకాయం నుంచి విముక్తి పొందలేరు. ఈ పరిస్థితుల్లో మీ డైట్‌లో పర్పుల్ కలర్ క్యాబేజ్ చేర్చితే..చాలా ప్రయోజనముంటుంది. ఇందులో ఐరన్, పొటాషియం, విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ కే పుష్కలంగా ఉంటాయి. శరీరంలో పోషక పదార్థాల కొరత తీరిపోతుంది.

అధిక బరువు నుంచి ఉపశమనం పొందేందుకు పర్పుల్ క్యాబేజ్ కీలకంగా ఉపయోగపడుతుంది. శరీరంలోని బ్లడ్ షుగర్ లెవెల్ నియంత్రణలో ఉంటుంది. ఇందులో న్యూట్రిషన్ మోతాదు చాలా ఎక్కువ. దీనిని డైట్‌లో చేర్చుకుంటే అధిక బరువు సమస్య నుంచి ఉపశమనం పొందడమే కాకుండా..కేన్సర్, డయాబెటిస్ వంటి తీవ్ర వ్యాధులు కూడా దూరమౌతాయి. పర్పుల్ క్యాబేజ్..శరీరంలో పేరుకున్న కొవ్వును తగ్గిస్తుంది. పలితంగా బరువు తగ్గుతారు. ఇందులో ఉన్న పోలీఫెనాల్‌తో కేన్సర్, గుండెరోగాలు, డయాబెటిస్ వ్యాధుల ముప్పు తగ్గుతుంది.

పర్పుల్ క్యాబేజ్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఫలితంగా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అజీర్తి సంబంధిత ఇబ్బందులు దూరమౌతాయి. చర్మానికి చాలా మంచిది. ఇందులో ఉన్న యాంటీ ఏజీయింగ్ గుణాల కారణంగా చర్మం నిగనిగలాడుతూ..యౌవ్వనంగా కన్పిస్తారు. కంటి కింది డార్క్ సర్కిల్స్ దూరమౌతాయి.



# విటమిన్ డి ట్యాబ్లెట్స్ ఎప్పుడు వేసుకుంటే మంచిదంటే..

ఎవరైనా విటమిన్ డి లోపాన్ని ఎదుర్కుంటారు. కొంతమంది ఇతరుల కన్నా ఎక్కవ నష్టాన్ని కలిగి ఉంటారు. విటమిన్ డి లోపం పురుషులతో పోలిస్తే రుతుక్రమం ఆగిపోయిన స్త్రీలపై ఎక్కువ ప్రభావం చూపుతుంది.

**ఎండలో ఎప్పుడు ఉండాలి..**

సూర్యరశ్మికి ఉండడం వల్ల మనకు ఎక్కువ విటమిన్ డి అందుతుంది. సమ్మర్‌లో 15 నుంచి 20 నిమిషాల పాటు వారానికి రెండు నుండి మూడు సార్లు చేతులు, కాళ్ళను ఎండలో ఉంచడం మంచిది. మామూలుగా విటమిన్ డిని పొందడానికి సూర్యుడి ఎండలో ఉండడం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య మధ్యాహ్న సమయంలో సూర్యుడు ఎక్కువ స్థాయిలో ఉంటాడు. శరీరం తక్కువ సమయంలో విటమిన్ డిని ఎక్కువగా తయారు చేస్తుంది.

**చలికాలంలో...**

చలికాలంలో, ఎక్కువగా ఎండ అందుబాటులో లేని ప్రదేశాలలో ఉంటే, మీరు ఏయే ఫుడ్ ఐటెమ్స్ తింటే విటమిన్ డి అందుతుందంటే.

సాల్మన్, రెడ్ మీట్, గుడ్డు సొన, లియర్, బలమైన ఆహారం.

ఊబకాయం ఉన్నవారు, 65 ఏళ్ళ కంటే ఎక్కువ వయసు ఉన్నవారు కూడా వారి ఫుడ్, తక్కువ సూర్య రశ్మి, ఇతర కారణాల వల్ల విటమిన్ డి స్థాయిలు తక్కువగా ఉండొచ్చు.

**ఎక్కువగా వద్దు..**

విటమిన్ డి ఎక్కువగా తీసుకోవడం కూడా మీ బాడీపై నెగెటీవ్ ఎఫెక్ట్స్ చూపుతుంది. ఇది కాల్షియం ఏర్పడేందుకు దారి తీస్తుంది. ఇది ఎముకలను బలహీనపరుస్తుంది. గుండె, మూత్రపిండాలను దెబ్బతీస్తుందని డాక్టర్ పెర్రీ చెబుతున్నారు. ఇది గర్భిణీ, పాలిచ్చే మహిళలు, వృద్ధులు, 11 నుంచి 17 సంవత్సరాల వయస్సు గల పిల్లలు సహా పెద్దలకు వస్తుంది. ఒకటి నుండి 10 సంవత్సరాలలోపు పిల్లలు 50 మైక్రోగ్రాముల కంటే మించొద్దు. 12 ఏళ్ళలోపు శిశువులు 25 మైక్రోగ్రాముల కంటే మించొద్దు.

**ఎప్పుడు వేసుకోవాలంటే..**

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, విటమిన్ డి సప్లిమెంట్స్ విషయానికొస్తే వేసుకునే టైమ్ కూడా ముఖ్యమే.

ట్యాబ్లెట్స్ ఉదయమే తీసుకోవాలి. అతను చెప్పిన దాని ప్రకారం.. సూర్యుని నుండి సహజంగా విటమిన్ డిని తీసుకుంటే మనం దానిని మధ్యాహ్నం వరకూ బెనిఫిట్స్ పొందుతాం కాబట్టి. ఉదయం తీసుకోవడం మంచిది.

# ఉదయమే అల్పాహారం, 10 గంటల వ్యవధిలో భోజనం.. ఇలా చేస్తే చాలా ప్రయోజనం



ఆరోగ్యంగా ఉండటంతో ఆహారానికి ప్రముఖమైన పాత్ర. ఎంత తింటున్నాం, ఎప్పుడు తింటున్నాం, ఏది తింటున్నాం అనేవి ఆరోగ్యంగా ఉండటంలో కీలక పాత్ర పోషిస్తాయి. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటానికి వ్యాయామం ఎంత ముఖ్యమో అంతకంటే కూడా డైటింగ్ పాటించడం చాలా ప్రధానం.

అలస్యంగా తినే వారిలో ఊబకాయం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. మీరు కేలరీలను నెమ్మదిగా బర్న్ చేయవచ్చు. కొవ్వు పెరుగుదలను ప్రోత్సహించే శరీర మార్పులను అనుభవించవచ్చు. ఉదయమే తినే వారి ఆరోగ్యం బాగుంటున్నట్లు పలు పరిశోధనలు వెల్లడించాయి. 10-గంటల వ్యవధిలో మీ భోజనాలన్నీ తినడం ద్వారా, ఆకలి తగ్గుతుంది. అల్పాహారాన్ని మీ అతిపెద్ద భోజనంగా చేసుకోవడం కూడా సహాయపడుతుంది. రోజులో ముందుగా తినడం మీకు మంచిదని పరిశోధకులు చెబుతున్నారు.

ముందుగా ఎందుకు తినాలి? యునైటెడ్ స్టేట్స్‌లోని మసాచుసెట్స్‌లోని బోస్టన్‌లోని బ్రిగ్‌హామ్, ఉమెన్స్ హాస్పిటల్ పరిశోధకుల అధ్యయనం ప్రకారం, రోజులో నాలుగు గంటల తర్వాత భోజనం చేసిన వారు ఎక్కువ ఆకలితో ఉన్నారు. నెమ్మదిగా కేలరీలు బర్న్ చేస్తారు. కొవ్వు పెరుగుదలను ప్రోత్సహించే శరీర మార్పులను కలిగి ఉన్నారు. ఈ పరిశోధన సెల్ మెటబాలిజం జర్నల్‌లో ప్రచురించబడింది. పరిశోధకులు 16 మంది అధిక బరువు గల వారిని పరిశీలించారు. వారిలో కొందరికి ఉదయం 9, మధ్యాహ్నం 1 మరియు సాయంత్రం 5 గంటలకు తినమని, మరికొందరికి మధ్యాహ్నం 1 గంటలకు, సాయంత్రం 5 గంటలకు మరియు రాత్రి 9 గంటలకు తినమని చెప్పారు. అలాగే వారికి ఎప్పుడు ఆకలి అవుతుందో నమోదు చేయాలని సూచించారు. అలాగే వారి పడుతున్న శ్రమ, కేలరీలు కరగడం లాంటివి నమోదు చేశారు. ఆలస్యంగా తినడం వల్ల ఆకలితో ఉండే అవకాశం రెట్టింపు అవుతుందని పరిశోధకులు తెలిపారు. అధ్యయనంలో పాల్గొనేవారు రోజు తర్వాత తిన్నప్పుడు, వారికి లెప్టిన్ అనే హార్మోన్ తక్కువ స్థాయిలో ఉంటుంది. ఇది మనకు కడుపు నిండినప్పుడు ఉంటుందని పరిశోధకులు చెప్పారు. జన్యు పరీక్షలు కూడా తరువాత తినడం కొవ్వు పెరుగుదలతో ముడిపడివున్నాయని తేల్చింది. 60 తక్కువ కేలరీలు బర్న్ చేయబడతాయని అధ్యయనం తెలిపింది.

అల్పాహారం మీ అతిపెద్ద భోజనంగా ఉండాలా? రోజూ ముందుగా తినడానికి ప్రయత్నిస్తే, అల్పాహారాన్ని మీ అతిపెద్ద రోజువారీ భోజనం చేయడం అంత ముఖ్యమైనది కాకపోవచ్చు. స్కాట్లాండ్‌లోని యూనివర్శిటీ ఆఫ్ అబెర్డీన్, ఇంగ్లండ్‌లోని సర్రే విశ్వవిద్యాలయం పరిశోధకులు పెద్ద మొత్తంలో అల్పాహారం, చిన్న మొత్తంలోని రాత్రి భోజనం చేసేవారు ఎక్కువ కేలరీలు బర్న్ చేసి ఎక్కువ బరువు తగ్గుతారని అంచనా వేశారు. బదులుగా, వారు రెండు భోజన విధానాలను అనుసరించిన తర్వాత వారికి విషయాలలో తేడాలు కనిపించలేదు. కానీ ఉదయాన్నే లోడ్ చేసిన ఆహారాన్ని అనుసరించే వారు తక్కువ ఆకలిని నివేదించారు. బరువు తగ్గడానికి ఆకలి నియంత్రణ ముఖ్యమని పరిశోధకులు అంటున్నారు. ఉదయం పూట ఎక్కువ కేలరీలు తీసుకునే వారికి ఆకలి తక్కువగా ఉంటుందని అధ్యయనాల్లో వెల్లడైంది. అధిక బరువు, ఊబకాయం ఉన్న ఆరోగ్యవంతులపై రెండు పరిపూరకరమైన మరియు "కఠినమైన" అధ్యయనాలు "మొత్తం ఆకలిని తగ్గించడానికి 'ఫ్రంట్-లోడింగ్' కేలరీలు ఎలా ప్రయోజనకరమైన వ్యూహమో చూపుతాయని పరిశోధకులు చెబుతున్నారు.

తినడానికి 10 గంటల విండో? అగ్నిమాపక సిబ్బంది 10 గంటల వ్యవధిలోపు తమ భోజనం అంతా తిన్నారని, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు గణనీయంగా తగ్గాయని, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని మరియు వారానికి మూడు పానీయాలు మద్యం తీసుకోవడం తగ్గుతుందని పరిశోధకులు కనుగొన్నారు. బ్లడ్ షుగర్ మరియు బ్లడ్ ప్రెజర్ స్థాయిలను పెంచిన అధ్యయనంలో ఉన్న సబ్జెక్టులు కూడా గణనీయమైన మెరుగుదలలను చూశాయని వారు చెప్పారు. సాల్క్ ఇన్‌స్టిట్యూట్, యూనివర్శిటీ ఆఫ్ కాలిఫోర్నియా, శాన్ డియాగో పరిశోధకులు మెడిటరేనియన్ డైట్‌ని అనుసరించమని ప్రోత్సహించిన 137 మంది అగ్నిమాపక సిబ్బందిని ట్రాక్ చేశారు. మూడు నెలల పాటు వారి ఆహారాన్ని ట్రాక్ చేయడానికి ఒక యాప్‌ను ఉపయోగించారు. సగం మంది 10 గంటల వ్యవధిలోపు, మిగిలిన సగం 14 గంటల వ్యవధిలోపు భోజనం చేశారు. అలా 10 గంటల వ్యవధిలో తినడం ద్వారా కలిగే ప్రయోజనాలు వెల్లడించారు.

బ్రేక్ ఫాస్ట్ తీసుకోవడం వల్ల లాభాలు రోజూ మనం తీసుకునే ఆహారంలో అత్యంత కీలక పాత్ర పోషించేది రోజూ ఉదయం మనం తీసుకునే 'బ్రేక్ ఫాస్ట్'! రోజుని ఉల్లాసంగా, ఉత్సాహంగా ప్రారంభించాలంటే మంచి పోషకవిలువలున్న అల్పాహారం తీసుకోవడమూ ముఖ్యమే. కానీ ఈ ఉరుకుల పరుగుల జీవితంలో కొంత మందికి బ్రేక్ ఫాస్ట్ చేయడానికే టైముండదు. మరికొందరైతే ఏదో ఒకటి తినేద్దాంలే అని సరిపెట్టుకుంటుంటారు. ఇలా చేయడం వల్ల ఆరోగ్యం దెబ్బతిని రకరకాల సమస్యలు చుట్టుముట్టే ప్రమాదం లేకపోలేదు. అలాగే మనం చేసే పనిపై సరిగ్గా శ్రద్ధ పెట్టలేకపోవచ్చు! బ్రేక్ ఫాస్ట్ తీసుకుంటే శరీరానికి కావల్సిన శక్తి అందుతుంది. కాబట్టి మనం ఏ పని మీదైనా పూర్తిగా శ్రద్ధ పెట్టొచ్చు . అదే బ్రేక్ ఫాస్ట్ చేయకపోవడం వల్ల ఆకలితో చేసే పని మీద ఏకాగ్రత పెట్టలేకపోతారు. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకుంటూ బరువును అదుపులో పెట్టుకోవాలంటే బ్రేక్ ఫాస్ట్ తీసుకోవడం చాలా అవసరం. శరీర బరువును అదుపులో ఉంచుకోవడానికి ఉదయం తీసుకొనే బ్రేక్ ఫాస్ట్ ఎంతో అవసరం. ఎందుకంటే ఉదయం తీసుకొనే బ్రేక్ ఫాస్ట్ వల్ల మధ్యహ్నానం భోజం తక్కువగా తీసుకుంటాం. దాంతో శరీర బరువు కంట్రోల్లో ఉంటుంది. బ్రేక్ ఫాస్ట్ తీసుకోకపోతే,మధ్యహ్నన భోజనంలో ఎక్కువ క్యాలరీలు తీసుకోవడం వల్ల అధిక బరువు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

బ్రేక్ ఫాస్ట్ తీసుకోకపోతే ఏం జరగుతుంది.? బ్రేక్ ఫాస్ట్ తినడకపోవడం వల్ల మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగిపోయి ఎక్కువ బరువు పెరిగే అవకాశం ఉంటుంది. మెదడు చురుగ్గా పనిచేయాలంటే..మెదడుకు మనం తీసుకునే ఆహారం నుంచి గ్లూకోజ్ అందాలి. అలాకాకుండా అల్పాహారం మానేస్తే మెదడు చురుగ్గా పనిచేయదు . ఫలితంగా చేపే పనిపట్ల ఆసక్తి తగ్గుతుంది. క్రమం తప్పకుండా అల్పాహారం తీసుకోకపోతే డయాబెటిస్ వచ్చే అవకాశాలు ఎక్కువ. అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ పెరగడంలాంటి పలు ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. ఇవన్నీ హార్ట్ అటాక్ కు కారణమవుతాయి. ఆహారం తీసుకొనే మహిళల్లో నెలసరి సరిగ్గా రాకపోవడం లాంటి సమస్యలు కూడా ఎదురవుతాయని ఓ సర్వేలో వెల్లడైంది.

# మీ పిల్లలు పాలు తాగడానికి నిరాకరిస్తున్నారా? ఈ చిట్కాలను పాటించండి



పాలను సూపర్ ఫుడ్ అంటారు. పాలలో శరీరానికి అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి . అందుకే చిన్న పిల్లలకు పాలు ఇస్తారు. కానీ చాలా మంది పిల్లలు పాలు తాగడానికి ఇష్టపడరు. తల్లిదండ్రులు తమ పిల్లలకు పాలు తాగించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మీ పిల్లలు పరుగెత్తడానికి, పాలు అడగడానికి కొన్ని చిట్కాలను పాటించాలి. ఇవి పాటిస్తే మీ పిల్లలు సంతోషంగా పాలు తాగుతారు. పాలు రుచికరంగా ఉండాలంటే కొన్ని పద్ధతులు పాటిస్తే పిల్లలు పాలు తాగుతారని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

పాలు, ఖర్జూరం: ఖర్జూరం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఖర్జూరంలో ప్రొటీన్, ఫైబర్, కాల్షియం, ఐరన్ వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో బేబీ పాలలో ఖర్జూరాన్ని కలిపి తీసుకుంటే బిడ్డ ఆరోగ్యం మెరుగుపడుతుంది. 5-6 ఖర్జూరాలను నీటిలో నానబెట్టి, గింజలను తీసివేసి, ఖర్జూరాలను మెత్తగా రుబ్బుకోవాలి. ఆ మిశ్రమాన్ని పాలలో కలిపి పిల్లలకు ఇవ్వాలి.

పాలు, ఏలకులు: ఏలకులు రుచిగా ఉండటమే కాకుండా గొప్ప సువాసనను కూడా కలిగి ఉంటాయి. ఏలకులు తీసుకోవడం వల్ల పిల్లలకు అవసరమైన కాల్షియం, ఐరన్ వంటి పోషకాలు అందుతాయి. ఇలాంటి సందర్భాల్లో పాలలో యాలకుల పొడి వేసి పిల్లలకు ఇవ్వాలి. ఇది రుచిగా ఉండటమే కాకుండా పిల్లలకు అవసరమైన పోషకాలను అందిస్తుంది.

చాక్లెట్: మీరు పిల్లల పాలలో చాక్లెట్‌ను కూడా జోడించవచ్చు. చాక్లెట్‌లో చక్కెర ఉంటుంది. అటువంటి పరిస్థితిలో కొద్ది మొత్తంలో పాలలో చాక్లెట్ జోడించండి.

**పాలు తాగడానికి ఉత్తమ సమయం ఏది?**

కొంతమంది నిపుణులు మీ శరీరానికి శక్తిని, పోషణను అందించడానికి ప్రతిరోజూ ఒక గ్లాసు పాలు తాగడం ప్రారంభించాలని సూచిస్తున్నారు. రాత్రిపూట పాలు తాగడం వల్ల ట్రిప్టోఫాన్ అనే సమ్మేళనం విడుదలవుతుంది. ఇది నిద్రను ప్రేరేపించడానికి, మీ నాడీ వ్యవస్థను విశ్రాంతి తీసుకోవడానికి సహాయపడుతుందని చెబుతున్నారు.

# చలికాలంలో రోజూ చిటికెడు దాల్చిన చెక్క.. పొడి తీసుకోండి



మన వంటగదిలో ఉండే మసాలా దినుసులలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి. వీటిని సక్రమంగా ఉపయోగిస్తే అనేక వ్యాధులను.. మనకు మనమే నయం చేసుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అలాంటి మసాలా దినుసుల్లో దాల్చిన చెక్క ఒకటి.. దాల్చిన చెక్కను చాలామంది రోజువారీ వంటలో ఉపయోగిస్తారు. ఆహారం రుచిని పెంచే దాల్చిన చెక్క.. ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంది. దాల్చిన చెక్కలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అనేక సమస్యలను దూరం చేస్తాయి. దాల్చిన చెక్క వేడి రుచిని కలిగి ఉంటుంది. కావున దీనిని ఎక్కువగా శీతాకాలంలో ఉపయోగిస్తారు. దాల్చినచెక్క రెసిపీని సరైన పరిమాణంలో స్వీకరిస్తే.. ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు చేకూరుతాయని నిపుణులు పేర్కొంటున్నారు.

# ఎముకల ఆరోగ్యానికి వరం ఈ తృణ ధాన్యాలు.. రోజూ తింటే కాల్షియం లోపం ఇక దరిచేరదు



కాల్షియం మన శరీరానికి చాలా అవసరం. ఎముకలతో సహా దంతాల బలానికి ఇంకా పలు అవయవాలకు ఇది తప్పనిసరిగా అవసరం. కాల్షియం లోపం వల్ల రకరకాల వ్యాధులు సంక్రమిస్తాయి. కాల్షియం లోపించడం వల్ల ముఖ్యంగా ఎముకలు బలహీనంగా మారుతాయి. దీనివల్ల కీళ్లు, నడుము నొప్పి సమస్య వస్తుంది. అలాంటి పరిస్థితి ఉన్నప్పుడు చాలా మంది క్యాల్షియం పౌడర్ తీసుకోవడం మొదలు పెడతారు. అయితే కొన్ని ఇంటి నివారణల సహాయంతో కాల్షియం లోపాన్ని సింపుల్‌గా అధిగమించవచ్చని పేర్కొంటున్నారు. కాల్షియంను మనం రోజువారీ ఆహారంలో చేర్చుకుని.. లోపాన్ని అధిగమించవచ్చు. మన శరీరానికి రోజుకు 1 వేల mg కాల్షియం అవసరం. ఇది రోజువారీ ఆహారం ద్వారా నెరవేరదు. కొన్ని రకాల పండ్లు, కూరగాయల సహాయంతో కాల్షియం అవసరాన్ని తీర్చు కోవచ్చు. కొన్ని రకాల పండ్లు, కూరగా యల విత్తనాలలో కాల్షియం మంచి పరిమాణంలో ఉంటుంది. ఈ గింజలను తీసుకోవడం ద్వారా కాల్షియం లోపాన్ని అధిగమించడంతోపాటు.. ఎముకలు దృఢంగా తయారవుతాయని పేర్కొంటున్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇంజనీరింగ్ విద్యార్థులకు స్టైఫండ్‌తో కూడిన ఇంటర్న్‌షిప్‌లు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోంది. దీనిలో భాగంగా ఎలక్ట్రికల్, ఇసిఈ, ఐటి, సిఎస్ఇ విభాగాల విద్యార్థులు వివిధ శాఖల్లో స్టైఫండ్‌లు కల్పించే దిశగా చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఐటి ఎలక్ట్రానిక్స్-కమ్యూనికేషన్ విభాగం సంచాలకులు(కమ్యూనికేషన్) జాకోబ్ విక్టర్ వర్చువల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె.రమాసుధ, ఏయూ ఐక్యూఏసి సంచాలకులు ఆచార్య డి.లలిత భాస్కరిలు పాల్గొన్నారు.

# దార పాలెంలో అక్రమ నిర్మాణంపై కొరడా



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 13 వ వార్డు దార పాలెం లోఓ ప్రభుత్వ ఉద్యోగి నిర్మించిన సుమారు 220 గజాల అదనపు అంతస్తు ని బుధవారం జీవీఎంసీ కమిషనర్ పి. రాజా బాబు ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బందితో కలిసి కూలగొట్టారు. ఆ నిర్మాణం పై అధికార పార్టీ నాయకులు అండదండలు ఎక్కువగా ఉన్న జీవీఎంసీ, టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమాత్రం తగ్గకుండా చాకచక్యంగా వ్యవహరించి పై స్లాబ్, లోపల గోడలు పడగొట్టి జీవీఎంసీ నిధులకు న్యాయం చేకూర్చారు. అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారికి ఇటువంటి చర్యలు తప్పవని పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలు తొలగించడంపై పలువురు జీవీఎంసీ అధికారులను అభినందించారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ప్రకటన నెం. WDS/29/Sand fill/2022-23

**పని పేరు:** జల్లించిన పొడిగానున్న (తేమలేని) నది ఇసుక సరఫరా చేయుట మరియు డీజిల్ లోకో షెడ్ / విశాఖపట్నం నందలి డీజిల్/ఎలక్ట్రికల్ లోకోమోటివ్ ఇసుకపెట్టెల లోనికి నింపుటను ఒక సంవత్సర కాలం పాటు నిర్వర్తించుట.

**సుమారు పని విలువ:** ₹ 25,61,760/-, బయానా: ₹ 51,200/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 3,540/-, పని పూర్తి చేయు కాలం: 12 నెలలు (01 సంవత్సరం).

**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:**

18.11.2022న 1500 గంటలకు

ఇ-టెండరు డాక్యుమెంట్లుతోపాటు పూర్తి సమాచారం మరియు సవరణ లభించు వెబ్‌సైట్ http://www.ireps.gov.in

సూచన: ఈ టెండరునకు ఏదైనా మార్పు/సవరణ జారీ చేయబడినదేమో తెలుసుకోనుటకు టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందు వెబ్‌సైట్‌ను మరొకసారి చూడవలసినదిగా విశ్వసనీయ టెండరు దారులకు సూచించటమైనది.

డివిజనల్ మెకానికల్ ఇంజనీరు (D), విశాఖపట్నం

PR-634/N/21-22


# కార్తీక మాసంలో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ దేవాలయం వీధిలో స్వయంభువులై వెలసిన బాల త్రిపుర సుందరి సమేత శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం పురస్కరించుకుని వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు.. కార్తీక మాసంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, వేద పండితుల మంత్రోచ్చారణలు నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 26 నుంచి నవంబర్ 24 వరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగుతాయి. రేపటి నుంచి నవంబర్ 24వ తేదీ వరకు అయ్యప్ప స్వాములకు ప్రత్యేక భిక్ష ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 300 మంది స్వాములు ఈ భిక్షలో పాల్గొనవచ్చు. భిక్షలో పాల్గొనే స్వాములుకు ప్రతిరోజు ఉదయం ఆలయంలో కూపన్స్ అందిస్తారు. రేపు జరగబోయే కార్యక్రమానికి కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత, కాకినాడ సిటీ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర రైస్ మిల్లర్ సంఘము అధ్యక్షుడు ద్వారంపూడి వీరభద్ర రెడ్డి, మాజీ కార్పొరేటర్ రాగిరెడ్డి బన్నీ హాజరవుతారు. అయ్యప్ప స్వాములు భిక్షలో పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించాలని ఆలయ కార్యనిర్వహణ అధికారి రాపర్తి రాజేశ్వరరావు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రాజనాల విజయ్ సారధి, ధర్మకర్తల మండలి సభ్యులు కోరారు.

## వచ్చే విద్యా సంవత్సరానికి

# అడ్మిషన్లపై జేఎన్‌టీయూకేలో సమావేశం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జెఎన్‌టియుకె మరియు జర్మనీలోని యూనివర్శిటీల సంయుక్త ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను చేపట్టవలసిన అడ్మిషన్‌ల వివరాలు, విధి విధానాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.కె.హేమచంద్రారెడ్డి గారి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీ ఏ.సాంబశివారెడ్డి, జెఎన్‌టియుకె ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు, రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ప్రతినిధులు మరియు జెఎన్‌టియుకె ఎఫ్‌యుఆర్ డైరెక్టర్ ప్రొ.శివనాగరాజు, ఇంక్యుబేషన్ సెంటర్ అకడమిక్ అడ్వయిజర్ ప్రొ.జెవిఆర్.మూర్తి, పలు ఇంజనీరింగ్ కళాశాలల ప్రతినిధులతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఈనెల 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు జర్మనీలో పర్యటించి పలు విశ్వవిద్యాలయాలతో కలిసి కోర్సుల నిర్వహణ కొరకు ఒప్పందాలు చేసుకుంది.

ఈ నేపథ్యంలో ఈనెల 19వ తేదీన బెర్లిన్‌లోని స్టెయిన్‌బీస్ విశ్వవిద్యాలయం అందించే ఎంప్లాయిమెంట్ లింక్డ్ మాస్టర్స్ ప్రోగ్రామ్‌లో రాష్ట్ర విద్యార్థులు చేర్చుకునే విధానాలపై స్టెయిన్‌బీస్ యూనివర్శిటీ అధికారులతో ఏపి ప్రతినిధుల బృందం చర్చించింది. హైడ్రోజన్ ఎనర్జీలో పరిశోధనలను ప్రోత్సహించేందుకు గ్రీన్ ఎనర్జీపై సహకరించుకోవడానికి అంగీకరించాయి. రాష్ట్రంలోని సాంకేతిక విశ్వవిద్యాలయాలలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని స్థాపించడానికి జర్మనీలోని డిఎస్ఈ కన్సార్టియంతో ఒప్పందం కుదిరింది.

అదేవిధంగా ఈనెల 20వ తేదీన అకడమిక్ అలయన్స్ మిషన్ ప్రతినిధి బృందం బాన్‌లో సమావేశం కాగా ఫ్రాంక్‌ఫర్ట్‌లోని భారత కాన్సుల్ జనరల్ అమిత్ తెలాంగ్ స్వాగతం పలికారు. ఈ సమావేశంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యార్థుల కోసం ఐదు వ్యూహాత్మక లక్ష్యాలను రూపొందించింది. ఈ లక్ష్యాలలో నాణ్యమైన అభ్యాసం, నైపుణ్యాలు & సామర్థ్యాలు, సామాజిక స్పృహ, ఉపాధి & వ్యవస్థాపకత, గ్లోబల్ సిటిజన్‌షిప్‌లు ఉన్నాయి. జర్మన్ ప్రతినిధి బృందంతో విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్‌ల కోసం సాంకేతిక, మౌలిక సదుపాయాల కల్పనకు ఎంఓయు చేసుకున్నారు.

తదుపరి జర్మనీలోని కెంప్టెన్ విశ్వవిద్యాలయం వైస్ ప్రెసిడెంట్ ప్రొ.డిర్క్ జాకబ్‌తో 'ప్రస్తుత ప్రపంచ పరిస్థితులకు ఎలాంటి కొత్త పద్ధతులు అవసరం' అనే అంశంపై చర్చాగోష్టి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మ్యూచువల్ స్టూడెంట్ ఎక్చేంజ్ ప్రోగ్రామ్‌కు ప్రాధాన్యతనిచ్చి జర్మన్ విద్యార్థులను భారతదేశానికి పంపుతామన్నారు. ఇండస్ట్రీ & గ్లోబల్ యూనివర్శిటీలతో కలిసి పని చేయడం ద్వారా 21వ శతాబ్ధపు నైపుణ్యాలు, సామర్థ్యాలు కలిగిన గ్లోబల్ సిటిజన్‌లను తయారుచేసేందుకు ఇప్పటికే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఏపి అకడమిక్ అలయన్స్ మిషన్ ప్రతినిధి బృంద సభ్యులు పేర్కొన్నారు.

ఈనెల 21వ తేదీ మూడవ రోజున అకడమిక్ అలయన్స్ మిషన్ ప్రతినిధి బృందం ఆర్‌డబ్ల్యుటిహెచ్ ఆచెన్ యూనివర్శిటీని సందర్శించింది. ఈ సందర్భంగా ఆచెన్ యూనివర్శిటీ ప్రతినిధుల బృందం సభ్యులు వచ్చే నవంబర్ నెలలో ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించేందుకు అంగీకారం తెలిపింది. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో క్యూఎస్ 19 ర్యాంకింగ్‌ను కలిగి ఉన్న ప్రతిష్టాత్మక ఆర్‌డబ్ల్యుటిహెచ్ ఆచెన్ యూనివర్శిటీ నుండి కాంపోజిట్స్ & మెటీరియల్స్ రంగంలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్‌లను అందించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి (ఏపిఎస్‌సిహెచ్‌ఇ)తో ఆచెన్ యూనివర్శిటీ ఇంటర్నేషనల్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ డా.డైటర్ అంగీకరించారు.

జర్మనీలోని ప్రముఖ యూనివర్శిటీ అయిన కెంప్టెన్ యూనివర్శిటీతో కలిసి కోర్ బ్రాంచ్ అయిన మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో 3+1 విధానంలో కరిక్యులమ్ రూపొందించి 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాలు కల్పించేందుకు ఈనెల 24వ తేదీన కెంప్టెన్ యూనివర్శిటీ అధికారులతో సమావేశమై ఎంఓయు.పై సంతకాలు చేసినట్లు ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారు తెలిపారు.

# తోట గరువు హైస్కూల్ లో క్రీడా పోటీలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 10వవార్డు, తోట గరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు తూర్పు నియోజకవర్గానికి చెందిన పాఠశాలల విద్యార్థులకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో ఆటల పోటీలకు ఎంపికలు నిర్వహించారు .ఈ క్రీడల్లో భాగంగా వాలీబాల్ ,కబడ్డీ ,కోకో ,త్రో బాల్ ,యోగ ,అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్ ,టెన్ని క్విట్ ,లలో ఎంపికలు పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి.కే.డి భవాని పాఠశాల కమిటీ చైర్మన్ జి .ధనలక్ష్మి ఈ ఆటలు పోటీలను ప్రారంభించి విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ కు సంబంధించిన వి .శ్రీనివాస్ (పిడి ),ఎం.వర్ధిని , విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు పి .ప్రభాకర్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా వివిధ పాఠశాలలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు . 27న బాలికల విభాగానికి ఈ ఆటలు పోటీలు జరుగుతాయని తెలిపారు.

# పాఠశాల భవనాల నాణ్యతను పరిశీలించిన ఇంజనీరింగ్ అధికారి



**పార్వతీపురం/బీరుపాడు/ఇజ్జికాయ, (విశాఖ సమాచారమ్):** గుమ్మలక్ష్మి పురం మండలం బీరుపాడు, ఇజ్జికాయ పాఠశాలలను, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను పంచాయతీరాజ్ పర్యవేక్షణ ఇంజనీర్ డా.ఎం.వి.జి.కృష్ణాజి బుధవారం సందర్శించారు. బీరుపాడు, ఇజ్జికాయ పాఠశాలలలో కొంత మంది ఉపాధ్యాయులు విధులలో లేకపోవడాన్ని గమనించారు. ఇజ్జకాయలో ఉపాధ్యాయులు సుశీల విధులకు గైర్హాజరు కావడాన్ని గమనించారు. వారానికి ఒక రోజు రావడం కూడా కష్టంగా ఉందని, విద్యార్థుల చదువుల పట్ల గ్రామస్తులు ఆందోళన చెందారు. ఉపాధ్యాయుల విధులు నిర్వహణ పట్ల స్పందనలో అర్జీలు సమర్పించామని సర్పంచ్ తెలిపారు.

**ప్రాదాన్యత భవనాలు తనిఖీ** : ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలను ఎం.వి.జి.కృష్ణాజి తనిఖీ చేశారు. గొయిపాక, బీరుపాడు లలో నిర్మిస్తున్న రైతు భరోసా కేంద్రాలు, వెల్ నెస్ కేంద్రాలను తనిఖీ చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

# సమర్థవంతంగా పనిచేయండి



**శ్రీకాకుళం:** ఇటీవల నియమితులయిన అంగన్ వాడీ సహాయకులకు నియామక పత్రాలు అందించి, శుభాకాంక్షలు తెలిపారు రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గార ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో పనిచేసే ఐదుగురు అంగన్ వాడీ సహాయకులకు, శ్రీకాకుళం అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో పనిచేయనున్న నలుగురు అంగన్ వాడీ సహాయకులకు నియామక పత్రాలు అందించారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు సమర్థ రీతిలో పనిచేసి, మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

ఎంపిపి గోండు రఘురాం, సీడీపీవోలు రాధ మాధవి, శోభారాణి, పీస గోపి, కొయ్యనా నాగభూషన్, బలగ పండరి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాల్లో అవకతవకలు పాల్పడితే కఠిన చర్యలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ చౌక ధరల దుకాణంలో కార్డు దారులకు ప్రతి నెల నిత్యావసర వస్తువులు సక్రమంగా పంపిణీ చేయాలని లేనిచో కఠిన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అన్నారు. బుధవారం సాయంత్రం నక్కవానిపాలెం లోగల ప్రభుత్వ చౌక ధరల దుకాణం నెం .205 ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం ఉంటున్నాయనే వదంతులను నమ్మవద్దన్నారు. అధిక పోషక విలువలతో కూడిన పోర్టిఫైడ్ బియ్యాన్ని మామూలు బియ్యంలో కలపడం జరుగుతుందని, దీనివలన గర్భిణీ స్త్రీలు, బాలింతలు, నీరసంతో కూడిన వారికి ఎంతో బలవర్ధకమైన ఆహారమని కలెక్టర్ అన్నారు. అదేవిధంగా కార్డుదారులకు సరుకులు సక్రమంగా పంపిణీ చేస్తున్నది , లేనిది వివరాలను కార్డుదారులను అడిగి తెలుసుకున్నారు . ప్రతి నెల బియ్యం, ఇతర వస్తువులు సక్రమంగా వస్తున్నాయా, ఏ తేదిలో వస్తున్నాయి అనే విషయాలను డీలర్ ని అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో డి ఎస్ ఓ, సూర్యప్రకాశరావు, సీతమ్మధార తహసిల్దార్ శ్యామ్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# వెలగపూడికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 13 వ వార్డులో కొన్ని నెలల కిందట అదే ప్రాంతానికి చెందిన కోలాటి బాలయోగి వయసు 65 సం.లు అనే వృద్ధుడు అదే ప్రాంతానికి చెందిన చెల్లాయమ్మ కూతురు పై (9 సం.లు) జరిపిన లైంగిక దాడి కేసులో ఈరోజు ఆ వృద్ధుడికి 20 సంవత్సరములు కఠిన కారాగార శిక్ష విధిస్తూ విశాఖ ఫోక్సో కోర్టు గత సోమవారం సంచలన తీర్పు ఇచ్చింది. దాడికి గురైన బాలిక తల్లి చెల్లయమ్మ ఆమె కుటుంబం మొత్తం మన శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు కార్యాలయం వద్ద కు వచ్చి ఆయన చేసిన సహాయాన్ని వివరిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ వార్డు ప్రధాన కార్యదర్శి యల్లమిల్లి సురేష్ , మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి , వార్డు సీనియర్ నాయకుడు వడిసెల శ్రీను, మహిళా ప్రధాన కార్యదర్శి పంగ రాధమ్మ, సీనియర్ నాయకుడు మాసాబత్తుల శ్రీనివాసరావు, సూర్యనారాయణ , సహాయ కార్యదర్శి మాదాబత్తుల అప్పారావు, పుష్పావతి, మణి, రమ, విజయలక్ష్మి, కల్లూరి వేంకటేష్, కనకల శ్రీను , సంఘ సభ్యులు నీలాపు కుమారి సత్యవతి,పాల్గొన్నారు.

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఏపీ, తెలంగాణకు చెందిన ముగ్గురు మృతి

**అమరావతి:** అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఇద్దరు యువకులు, ఓ యువతి ప్రాణాలు కోల్పోయారు. కనెక్టికట్ రాష్ట్రంలో మినీ వ్యాను, ట్రక్కు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాద ఘటనలో మినీ వ్యానులో ప్రయాణిస్తున్న ఎనిమిది మందిలో ముగ్గురు మృతి చెందగా, నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. మరొకరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం కడియపులంక గ్రామానికి చెందిన నర్సరీ రైతు పాటంశెట్టి శ్రీనివాస్ కుమారుడు పాటంశెట్టి సాయి నరసింహ(23) అమెరికాలో కనెక్టికట్ రాష్ట్రంలో ఎంఎస్ అభ్యసిస్తున్నాడు. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం ఏడు గంటల సమయంలో ఏడుగురు స్నేహితులతో కలిసి కారులో ప్రయాణిస్తున్నాడు.





అయితే, పొగమంచు కారణంగా వీరు ప్రయాణిస్తున్న కారు.. ఓ ట్రక్కును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయి నరసింహతోపాటు తెలంగాణలోని వరంగల్‌కు చెందిన పావని, హైదరాబాద్ కు చెందిన మరో యువకుడు ప్రేమ్ కుమార్ రెడ్డి మృతి చెందారు. కారులోని మిగిలిన ఐదుగురు గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సాయి నరసింహ కుటుంబసభ్యులకు సమాచారం అందింది. దీంతో వారి కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సాయి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. సాయి కుటుంబంతోపాటు స్థానికంగా విషాదం నెలకొంది.

నరసింహ చెన్నైలోని ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ పూర్తి చేశాడు. క్యాంపస్ ఇంటర్వ్యూ ద్వారా ఓ కంపెనీలో కొలువు సాధించాడు. ఆ తర్వాత ఎంఎస్ చేయాలని భావించి.. ఆ ఉద్యోగాన్ని వదులుకున్నాడు. ఈ ఏడాది ఆగస్టు 5న అమెరికాకు వెళ్లాడు. ఇటీవల అక్కడ జరిగిన దీపావళి వేడుకల్లో పాల్గొని తల్లిదండ్రులకు వీడియో కాల్ కూడా చేశాడు. అంతలోనే తమ కుమారుడు మరణించాడనే వార్త వినడంతో తల్లిదండ్రులు శ్రీనివాస్, సుశీల కన్నీటిపర్యంతమవుతున్నారు. మృతుడి సోదరి పాటంశెట్టి నందిని చెన్నైలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తోంది. ఇదే గ్రామానికి చెందిన సిద్ధిరెడ్డి ఐశ్వర్య కూడా సాయి ప్రయాణిస్తున్న కారులోనే ఉన్నప్పటికీ.. ఆమెకు స్వల్ప గాయాలయ్యాయి. ఆమె ఆస్పత్రితో చికిత్స తీసుకుంటోంది. మరోవైపు, ప్రేమ్ కుమార్ రెడ్డి, పావని కుటుంబ సభ్యులు కూడా కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

## యాట్ల నాగేశ్వరరావు



జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ను నియోజకవర్గం బీసీ సేన అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు ఆయనను నేడు హైదరాబాద్ లోని బీసీ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైనందుకు ఆయనకు అభినందనలు తెలిపారు.అనంతరం బీసీ సమస్యలు పై చర్చించారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలి, చట్ట సభలలో బీసీ లకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలి, బీసీ జనగణ చేపట్టాలి,బీసీ లకు ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలి అని పలు అంశాలను ఆయనకు వివరించారు.అనంతరం కృష్ణయ్య మాట్లాడుతూ త్వరలో జరగబోయే శీతాకాల సమావేశంలో రాజ్యసభలో చర్చిస్తానని తెలిపారు.

# ఎండాడ జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు బహుమతులు

**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** జై శ్రీమన్నారాయణ, పీఎం పాలెం ఎండాడ వికాస్ తరంగణి గోష్ట్ వారు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి తిరునక్షత్ర సందర్భంగా జడ్పీహెచ్ హై స్కూల్ ఎండాడ గేమ్స్ కండక్ట్ చేయడం జరిగింది. అందులో విజేతలకు ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ బుధవారం చేశారు. పూసపాటి దేవి పీఎం పాలెం పెన్నాడ వికాస తరంగిణి కోఆర్డినేటర్, జడ్పీహెచ్ స్కూల్ హెడ్మాస్టర్ కోలా శ్రీనివాస్ రావు, పిటి సార్ కిల్లాడ ఆనంద్ మరియు కళాశాల సిబ్బంది పిల్లలు పాల్గొనడం జరిగింది.

# కలెక్టరేట్‌లో గ్రాడ్యూయేట్ ఓటరు నమోదుకు శ్రీకారం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మొదట ిగా గ్రాడ్యూయేట్ ఓటరు నమోదు ధరఖాస్తును జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లి ఖార్జున అందజేసారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విశాఖపట్నం- విజయనగరం-శ్రీకాకుళం పట్టభద్రుల శాసన మండలి ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి శ్రీనివాసమూర్తికి ఓటరు నమోదు ధరఖాస్తును అందజేశారు. అదే విదంగా జిల్లా రెవెన్యూ అధికారి మరియు కుటుంబ సభ్యులు గ్రాడ్యూయేట్ ఓటరు ధరఖాస్తులను సమర్పించారు.

కలెక్టోరేట్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు సుమారు 60 మంది గ్రాడ్యూయేట్ ఓటరు ధరఖాస్తుల నమోదుకు సంసిద్ధులైయ్యారు. ఇదే విదంగా అర్హులైన వివిద కార్యాలయాల అధికారులు వారి సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు ఓటర్లుగా నమోదు కు ధరఖాస్తులను దగ్గరలో ఉన్న ఎ.ఇ.ఆర్ఓ లకు (జోనల్ కమిషనర్/తహసిల్దారు) అధికారి లేదా సీనియర్ సిబ్బంది ద్వారా కవరింగ్ లెటర్ తో పాటు పంపాలన్నారు.

ఇదే విదంగా జిల్లాలో ఉన్న వివిధ ప్రవేట్ సంస్థలు, యూనివర్సిటీలు, పి.జి.కళాశాలలు, బ్యాంకులు, ఇతర సంస్థలు వారి వద్ద నున్న అర్హులైన ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యుల గ్రాడ్యూయేట్ ఓటరు ధరఖాస్తులను అందజేయుటకు తగు చర్యలు తీసుకోవాలని, అర్హులైన గ్రాడ్యూయేట్ ఓటర్లు అందరూ తప్పని సరిగా ఓటు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# 'గడపగడపకు' విశేష ఆదరణ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పాల్గొన్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కసింకోట మండలం చింతలపాలెం గ్రామంలో బుధవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలను అమర్నాథ్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ అర్హులైన వారికి సంక్షేమ పథకాలు తప్పనిసరిగా అందజేస్తామని హామీ ఇచ్చారు. జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయని ఆయన చెప్పారు. గ్రామాల్లో ఇంకా పరిష్కారం కాని సమస్యలను తెలుసుకున్నానని, వీలైనంత త్వరగా వాటిని పరిష్కరిస్తారని అమర్నాథ్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు అందనివారు సచివాలయాలకు వెళ్లి అధికారులను సంప్రదించాలని మంత్రి సూచించారు. గ్రామంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చేది జగన్మోహనరెడ్డి ప్రభుత్వమేనని ఆయన చెప్పారు. జగన్మోహనరెడ్డిని తిరిగి అధికారంలోకి తీసుకువస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని అమర్నాథ్ చెప్పారు.ఈ కార్యక్రమంలో కసింకోట ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు, కసింకోట జడ్పీటిసి దంతులూరి శ్రీధర్ రాజు, జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు, కసింకోట మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు, మలసాల కిషోర్, చింతలపాలెం గ్రామ సర్పంచ్ కొట్టె రాము ,రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలకా రవి,, అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తెరపల్లి సంతోష్ కుమార్, త్యాగడ లక్ష్మి, పరవాడపాలెం శివ,గ్రామ పార్టీ ప్రెసిడెంట్, కొట్టె సత్తిబాబు, షేక్ శ్రీనివాస్, షేక్ బాబురావు, సియాద్రి రాజు, కసింకోట మండలం గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, డ్వాక్రా మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగుల మూలంగా ఇంకెన్ని ప్రాణాలు పోవాలి...?



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఏనుగులు మూలంగా ఇంకెన్ని ప్రాణాలు పోవాలని జనసేన పార్టీ నాయకులు ప్రశ్నించారు బుధవారం పార్వతీపురం పట్టణంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు రెడ్డి కరుణ, వంగల దాలినాయుడు, గుంట్రెడ్డి గౌరీశంకర్ తదితరులు విలేకరులతో మాట్లాడుతూ దాదాపు 2017లో పార్వతీపురం మన్యం జిల్లాలోని కురుపాం నియోజకవర్గంలోకి అడుగుపెట్టిన 8 ఏనుగులు నేటి వరకు బీభత్సాన్ని సృష్టిస్తున్నాయన్నారు. అయినప్పటికీ పాలకులు, అధికారుల చర్యలు శూన్యమన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలోకి వచ్చిన ఎనిమిది ఎనుగుల్లో మూడు ఏనుగులు కరెంటు ప్రమాదం, నీటిలో పడటం తదితర కారణాల వలన మృతి చెందాయన్నారు. విలువైన జాతి సంపదైన ఏనుగులు మృత్యువాత పడినప్పటికీ చర్యలు శూన్యం అన్నారు. అనంతరం ఐదు ఏనుగులు ఇక్కడే కాపురం పెట్టి, రెండు ఏనుగు పిల్లలను కన్నాయన్నారు. వీటితో మొత్తం 7 ఏనుగులు ప్రస్తుతం తిరుగుతున్నా యన్నారు. ఇప్పటివరకు కురుపాం నియోజకవర్గంలోని కురుపాం, జియ్యమ్మ వలస, గరుగుబిల్లి, కొమరాడ తదితర మండలాల్లో దాదాపు ఎనిమిది మంది వ్యక్తుల్ని పొట్టన పెట్టుకున్నాయన్నారు. అలాగే ఏనుగుల వలన సుమారుగా మూడు కోట్ల పైబడి ఆస్తులు, పంట నష్టాన్ని జరిగిందన్నారు. నష్టపరిహారం చెల్లింపులో కూడా అలసత్వం ప్రదర్శించడం సరికాదన్నారు. ఇప్పుడు కురుపాం నియోజకవర్గం నుండి ఏనుగులు పార్వతీపురం నియోజకవర్గంలో బలిజిపేట మండలంలోకి ప్రవేశించిన రెండో రోజే పశువులు పై దాడి చేసి రెండు ఆవులను పొట్టన పెట్టుకున్నాయన్నారు. ఇక పార్వతీపురం నియోజకవర్గంలో మనుషులపై దాడులు చేసి పొట్టన పెట్టుకోక ముందే పాలకులు, అధికారులు స్పందించి ఏనుగుల తరలింపు చర్యలు చేపట్టాలన్నారు. ఏ సమయంలో వ్యవసాయ పనులు తమ మీదకు దాడి చేస్తాయోనన్న భయంతో ప్రజలు వ్యవసాయ పనులతో పాటు గ్రామాల్లో ప్రశాంతంగా నిద్రించే పరిస్థితి లేదన్నారు. గతంలో మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు మంత్రిగా ఉండేటప్పుడు ఒక్క ఏనుగు వస్తేనే ఆపరేషన్ గజ పేరుతో చర్యలు చేపట్టి దాన్ని తరలించారన్నారు. ఇప్పటి పాలకులకు అదేది చేతకాకపోవటం ప్రజల దౌర్భాగ్యం అని ఆరోపించారు. ప్రస్తుతం తాజా, మాజీ ఉప ముఖ్యమంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నప్పటికి ప్రయోజనం లేదన్నారు. తక్షణమే చర్యలు చేపట్టని పక్షంలో జన సైనికులు ప్రజల తరపున రోడ్డెక్కాల్సి వస్తుందని హెచ్చరించారు. ఏనుగులు మూలంగా ప్రజలు పశువులు, పంటలు, రైతుల సంపద నాశనం అవ్వటం, ప్రమాదాల బారిన పడి ఏనుగులు మృత్యువాత పడుతున్న సంఘటనలు గుర్తు చేసుకుని పాలకులు అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.

# ఐటీడీఏ పరిధిలో గ్రామ పంచాయితీ సర్పంచ్‌లకు నిధులు జమ చేయండి



పాడేరు/చింతూరు, (విశాఖ సమాచారమ్): ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్.14,15 కమిషన్ నిధులు సర్పంచుల నిధులు వెంటనే ఐటీడీఏ కి సర్పంచుల కి మూడు సంవత్సరాల నుండి రావల్సిన నిధులు వైసీపీ ప్రజా ప్రతినిధులు జోక్యంతో తెప్పించాలి లేదంటే వైసీపీ ప్రజా ప్రతినిధులు వారి ఎంపీ ఎమ్మెల్యే, జడ్పీటిసి, ఎంపీపీ పదవులకి రాజీనామా చేసి ముఖ్యమంత్రి వైయస్ జగన్ కి తగిన సమాధానం చెప్పాలని బీజేపీ జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్య ప్రభుత్వానికి డిమాండ్ చేశారు, బుధవారం ఐటీడీఏ ముందు జరిగిన నిరాహార దీక్ష లో డిమాండ్ చేశారు కేంద్రం నుంచి వచ్చిన ఎస్సీ ఎస్టీ సబ్ప్లాన్ నిధులు 1000 కోట్లు సర్పంచ్ 150 కోట్లు వెంటనే చింతూరు ఐటీడీఏ కి కేటాయించాలని బిజెపి రిలే నిరాహార దీక్ష జరిగింది. విలీన మండలాల్లో జల్ జీవన్ మిషన్ సక్రమంగా అమలు చేయాలనీ ఏజెన్సీ %ణుాజ% ని వెంటనే అమలు చేయాలనీ కేంద్రం ద్వారా వస్తున్నా నిధులు దుర్వినియోగం అరికట్టాలి అని పార్టీ మండల అధ్యక్షులు డి వి ఎస్ ఎన్ రమణ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు డిమాండ్ చేశారు. సుమారు 50 మంది కార్యకర్తలు ఈ దీక్ష లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు పాయం. వెంకయ్య, ఈక. బుల్లి కొండలు దొర, రాష్ట్ర నాయకులు నోముల. రామారావు, జిల్లా కార్యదర్శి కారం. దారయ్య, ఉపాధ్యక్షులు బొజ్జి రెడ్డి, మీడియం. రమణమ్మ, మహిళా మోర్చా కార్యదర్శి కుంజం. సత్యనారాయణమ్మ, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు తుర్రం. అశోక్ కుమార్ దొర, నోముల. సత్యనారాయణ, ముత్యాల. రాంబాబు, తురస. సుబ్బా రావు, మోదుగా. పెరుమాయ్య, సోడే. సత్యవతి, సవలం. ముత్తయ్య, తుష్టి. సుబ్బాయ్య, తుర్రం. కాంతమ్మ, సోడే. శేసమ్మ, వెట్టి. మంగమ్మ, రత్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిర్మూలనకు విద్యా సంస్థల విద్యార్థుల సహకారం అవసరం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):ప్లాస్టిక్ నిర్మూలనకు విజ్ఞాన్ విద్యా సంస్థ ఎంతో కృషి చేస్తున్నదని జివిఎంసి కమిషనర్ పి. రాజాబాబు తెలిపారు. బుధవారం జోన్-5, 88వ వార్డు పరిధిలోని విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సంస్థ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రపంచాన్నే శాసిస్తున్న ప్లాస్టిక్ భూతాన్ని తరిమి, భావితరాల వారికి మంచి వాతావరణం కల్పించాలని తెలిపారు. ప్లాస్టిక్ వలన జరిగే అనర్థాలు మా కంటే మీకే ఎక్కువ తెలుసని, ప్లాస్టిక్ భూమిలో కలవడానికి వందల సంవత్సరాలు పడుతుందని, దానివలన మానవ మనుగడతో పాటు పశుపక్ష్యాదులు, జల జీవరాశులకు హాని ఏర్పడుతుందని, అందుకు తక్షణమే ప్లాస్టిక్ ను విడనాడాలని తెలిపారు. జూన్-5వ తేదీ నుండి మన విశాఖ నగరంలో ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించామని అందుకు వ్యాపారస్తులు, సంస్థలు, నగర ప్రజలు సహకరిస్తున్నారని, మన నగరం ఎంతో సుందరమైన నగరమని, మన నగరానికి దేశవిదేశాల నుండి ఎంతోమంది పర్యాటకులు సందర్శనార్థం వస్తారని, వారికి మంచి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత మనదేనని, ఇప్పటికే స్వచ్ఛ సర్వేక్షణ్ - 2022లో మన నగరం 4వ స్థానం సాధించిందని, ప్లాస్టిక్ ఫ్రీ సిటీగా దేశంలోనే మన విశాఖ నగరం ప్రథమ స్థానంలో ఉండాలని తెలిపారు. ప్లాస్టిక్ వస్తువులను యువత పూర్తిగా వ్యతిరేకించాలని, తద్వారా భావితరాల వారికి ఆరోగ్యం అందించగలమని తెలిపారు. విజ్ఞాన్ విద్యా సంస్థ యాజమాన్యం కూడా ప్లాస్టిక్ నిషేధంపై విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని కాలేజి విద్యార్థులు అందుకు సహకరించి, మీ పరిధిలో ఎటువంటి ప్లాస్టిక్ వినియోగించకూడదని గుడ్డ, నార, కాగితపు సంచులు ప్రజలు వాడే విధంగా ప్రోత్సహించాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసి రావు, జోనల్ కమిషనర్ పి. సింహాచలం, కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు, ఎఎంఓహెచ్ డాక్టర్ కిరణ్ కుమార్, విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యాజమాన్యం రెక్టార్ డాక్టర్ వి. మధుసూదన రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ బి. అరుంధతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. శిరీష, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఐఎన్ఎల్ విశాఖ ఉక్కు కర్మాగారం చే స్వచ్ఛత 2.0 ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా మరో చొరవ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారత ప్రభుత్వం పిలుపునిచ్చిన స్వచ్ఛత 2.0 కార్యక్రమాలలో భాగంగా, ఆర్ఐఎన్ఎల్ యొక్క సీఎండీ అతుల్ భట్ ఈరోజు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లోని ఆర్ఐఎన్ఎల్ యొక్క లెర్నింగ్ & డెవలప్‌మెంట్ సెంటర్‌లో కొత్తగా అభివృద్ధి చేసిన కౌషల్ పార్క్‌ను ప్రారంభించారు.

తరువాత, ఆర్ఐఎన్ఎల్ సీఎండీ, ఆర్ఐఎన్ఎల్ కౌశల్ పార్క్‌లో మొక్కలు నాటారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించడం మరియు పర్యావరణం పట్ల శ్రద్ధ వహించడం కోసం ఆర్ఐఎన్ఎల్ చేపట్టిన మరో కార్యక్రమం లో భాగంగా కాంట్రాక్ట్ కార్మికులు మరియు శిక్షణార్థులకు క్లాత్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు, ట్రైనీలు మరియు ఆర్ఐఎన్ఎల్ ఉద్యోగులను ఉద్దేశించి అతుల్ భట్ మాట్లాడుతూ , స్క్రాప్ మెటీరియల్‌లను ఉపయోగించి కౌషల్ పార్క్‌ను అభివృద్ధి చేయడంలో వారి సృజనాత్మకత ను అద్భుతంగా ప్రదర్శించినందుకు మొత్తం ఎల్&డిసి బృందాన్ని అభినందించారు మరియు స్వచ్ఛత మరియు పర్యావరణం పట్ల వారి శ్రద్ధను ప్రశంసించారు. ట్రైనీలు, ఎల్&డిసి సిబ్బంది తమ పరిసరాలలో పరిశుభ్రత మరియు పర్యావరణ అనుకూలత ప్రచారంలో చురుకుగా పాల్గొనాలని అతుల్ భట్ సూచించారు. అతుల్ భట్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ని సందర్శించి, అప్రెంటిస్ ట్రైనీస్ సెంటర్ ను మరియు విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం & సహాయం సెల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మొత్తం ఎల్&డిసి ప్రాంగణాన్ని చాలా చక్కగా నిర్వహించడం కోసం ఎల్&డిసి సమిష్టి కృషిని ప్రశంసించారు.

స్క్రాప్ మెటీరియల్స్ ఉపయోగించి నిరుపయోగంగా తుప్పలతో నిండిన ప్రాంతాన్ని ఉపయోగించి కౌషల్ పార్కును అందంగా అభివృద్ధి చేశారు, స్వాగత తోరణాన్ని నిర్మించారు, గ్రిల్స్‌తో సరిహద్దును ఏర్పాటు చేశారు, ఇటుకలు వేయడం ద్వారా మార్గాలు సృష్టించబడ్డాయి మరియు పాత్ వేస్, గ్రిల్స్ మరియు ఇతర వాటికి తగిన పెయింటింగ్ చేయబడ్డాయి. . ఎల్&డిసి యొక్క ఉత్సాహభరితమైన ఉద్యోగులు, ట్రైనీలు, కాంట్రాక్టు కార్మికులు స్వయంగా తమ సృజనాత్మకతతో స్వచ్ఛందంగా పాల్గొని పైన పేర్కొన్న పనులన్నీ చేసి కౌశల్ పార్క్ ను అందంగా తయారు చేశారు. జి.గాంధీ, చీఫ్ జనరల్ మేనేజర్-కార్పొరేట్ సర్వీసెస్ , ఎన్. భాను, జిఎం (శిక్షణ) & హెచ్ఓడి (విభాగ అధిపతి)-ఎల్&డిసి, ఎ.అశోక్, జిఎం(సిఎస్ఆర్), ఎల్&డిసి యొక్క ట్రైనీలు మరియు విశాఖ ఉక్కు ఉద్యోగులతో కలిసి స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు.


## మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24X7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24X7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24X7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.

వివరములకు సంప్రదించండి.

9393949345, 8247526179


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.